WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఏప్రిల్ 30, 2024 | సంపుటి - 20 | సంచిక 229 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డుప్రమాదం..

ఆగిఉన్న కారును ఢీ కొట్టిన్న ట్రక్కు

10 మంది మృతి, 23 మందికి గాయాలు

బెమెతర:

ఛత్తీస్ గఢ్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెమెతర హైవేపై ఆగిఉన్న కారును ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా.. 10 మంది మరణించారు. మరో 23 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు.. క్షతగాత్రులను రాయ్ పూర్ ఎయిమ్స్ కు తరలించి చికిత్స చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రులంతా తిరయ్య గ్రామంలో జరిగిన ఒక

తరువాయి 2లో..

రఫాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

15 మంది మృతి, పలువురికి గాయాలు?

రఫా:

గతేడాది అక్టోబర్ లో మొదలైన ఇజ్రాయెల్ – హమాస్ మధ్య యుద్ధం ఆగడం లేదు. తాజాగా.. ఇజ్రాయెల్ వైమానిక దళాలు గాజాలోని రఫా నగరంలో మూడు ఇళ్లపై దాడులకు పాల్పడ్డాయి. ఈ దాడుల్లో 13 మంది మరణించగా.. కొందరు గాయపడినట్లు అక్కడి వైద్యులు వెల్లడిరచారు. హమాస్ మాత్రం ఈ దాడుల్లో 15మంది మరణించినట్లు మీడియాకు తెలిపింది.

02

కెటిఆర్ ఓ డ్రామా ఆర్టిస్ట్

బండి సంజయ్ విమర్శలు

కరీంనగర్:

తెలంగాణలో బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ రాజుకుంటోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ అని.. ఆయనకు ఒకప్పుడు వేసుకునేందుకు బట్టలు కూడా ఉండేవి కావని ఎద్దేవా చేశారు.

02

ప్రజల్లో గదందరగోళం వల్ల మాకు మేలు

న్యూస్ 24 చానెల్ సర్వేతో తేలింది

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్:

లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే పలు సర్వేలు ప్రకటిస్తున్నాయి. తాజాగా న్యూస్ 24 చానెల్ సర్వే వివరాలు వెల్లడి అయ్యాయి. ఈ సర్వేలో బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి, అతి పెద్ద పార్టీగా అవతరించబోతుందని తేలినట్లు ఆ న్యూస్ చానెల్ ప్రకటించింది.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు

హైదరాబాద్, నినాదం:

02

తెలుగు రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కీలకమైన నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. ఎపి వ్యాప్తంగా 175 శాసనసభ నియోజకవర్గాల మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలో 17 ఎంపి స్థానాలకు 625 నామినేషన్లు వచ్చాయి. ఇరు రాష్ట్రాల్లో మే 13 న పోలింగ్ జరగనుంది. జూన్ 4 ఫలితాలు వెల్లడిరచనున్నారు. సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు సోమవారంతో గడువు ముగిసింది.



సరిహద్దుల్లో రక్షణ కంచెలు

ప్రత్యేక బలగాలతో స్పెషల్ క్యాంపులు

- మావోయిస్టుల కట్టడికి ప్రత్యేక చర్యలు
- ప్రశాంత ఎన్నికలపై భద్రతా బలగాల దృష్టి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):

తీవ్ర మావోయిస్టు ప్రభావిత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్. ఆ రాష్ట్ర దండకారణ్యం ప్రభుత్వ నిషేధిత మావోయిస్టులకు, భద్రతా బలగాలకు నడుమ యుద్ధక్షేత్రంగా మారింది. దండకారణ్య తీవ్రవాద ప్రభావం సరిహద్దుగా ఉన్న తెలంగాణ అటవీ ప్రాంతాలపై పడకుండా అవసరమైన చోట్ల కేంద్ర, రాష్ట్ర బలగాలు స్పెషల్ క్యాంపులు ఏర్పాటుచేసి రక్షణ కంచె వేశాయి. ఇక్కడ భద్రతా బలగాలకు, మావోయిస్టులకు నడుమ జరిగే ఆధిపత్య పోరులో అనునిత్యం ఎన్‌కౌంటర్లు, మందుపాతర పేలుడు ఘటనల వంటి హింసాత్మక చర్యలు చోటుచేసుకోవడం సర్వసాధారణం. అనూహ్య గెరిల్లా యుద్ధంలో మావోయిస్టులు (నక్సల్స్), ఎన్‌కౌంటర్‌లలో భద్రతా బలగాలు పైచేయి సాధిస్తుంటాయి.

తరువాయి 2లో..

సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసుల సమన్లు

మే1న విచారణకు రావాలని ఆదేశాలు

న్యూఢిల్లీ:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు.

02

ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

ఇడి, సిబిఐ, ఐటి సంస్థలతో దాడులు

ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్

మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

గత గ్యారెంటీలకే దిక్కులేదు

కొత్త గ్యారెంటీల్లో నమ్మకం లేదు

కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్

బెంగళూరు,(నినాదం):

మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు.. కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరుగ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. కర్ణాటకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది.

తరువాయి 2లో..

ప్రజా సేవకే దేవుడు నన్ను పంపాడు

నిరంతర ప్రజా సేవే లక్ష్యం

ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, (నినాదం):

సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోదీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోదీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం కాబొచ్చు.. తనను ఓ లక్ష్యంతో పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ. ఓ ఇంటర్వ్యూలో మోదీ తన దైవారాధన గురించి మాట్లాడారు. నాకు ఇద్దరు దేవుళ్లు.. ఒకరు కనిపించని సర్వశక్తిమంతుడు అయిన భగవంతుడు.. మరొకరు ప్రజలు. ఈ ప్రజలకు సేవ చేయటానికి నాకు ఇంత శక్తి ఆ దేవుడు ఇస్తే.. నిరంతరం లక్ష్యం

తరువాయి 2లో..

కార్మికున్ని.. స్థానికున్ని.. ఎప్పటికీ మీవాన్ని..

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఒక్క అవకాశమివ్వండి...

- కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలు..
- కేసీఆర్ సంక్షేమ పథకాలే కొనసాగుతున్నాయి...
- 2వ ఇంక్లైన్ ఎన్నికల ప్రచారంలో మాజీ, మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

02

గోదావరిఖని ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత మొదలైందని, ప్రజలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం 2వ ఇంక్లైన్ లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణి కార్మికులను కలిసి ఒక అవకాశమివ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు బూటకపు హామీలని విమర్శించారు.

తెలంగాణను ముంచి కోట్లు గడించారు

కెసిఆర్ అండ్ కోపై కాంగ్రెస్ అగ్ర నాయకుల ఆగ్రహం

గజ్వేల్ లో జోరుగా హస్తం ప్రచారం

నీలం మధుకు పెరుగుతున్న మద్దతు

02

మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా గుర్మిట్కల్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. 1972లో మొదటిసారిగా ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే... ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఇక్కడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిరదన్నారు.40 కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ... ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదన్నారు. కర్ణాటక నుంచి 26 ఎంపీలను ఇస్తే... మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదని.. ఖాళీ చెంబు తప్ప అంటూ విరుచుకుపడ్డారు. కరువు వస్తే కనీసం బెంగుళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. నరేంద్ర మోదీ ప్రజలను నమ్మించి మోసం చేశారని.. అలాంటి మోదీని ఓడిరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమర్థుడు, ప్రజల కోసం కొట్లాడే వారికే ఓటువేసి గెలిపించాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేస్తే... ఇక్కడున్న ముగ్గురు నాయకులు ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నారన్నారు. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. లక్ష మెజారిటీతో ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

మొదటిపేజీ తరువాయి

కోసం పని చేయటానికి ఈ ప్రజలే నాకు శక్తినిస్తున్నారని అభిప్రాయపడ్డారు మోదీ. జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు మోదీ. కఠినమైన సమయాల్లో ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ఇంటర్వ్యూలో మోదీని ప్రశ్నించగా.. తాను ఏం చేసిన దైవిక స్ఫూర్తితోనే చేస్తానని ఆయన అన్నారు. మీరు ఆశ్చర్య పోయినట్లుగానే తాను కూడా అప్పుడప్పుడు ఈ పని నేను ఏలా చేయగలిగానని ఆశ్చర్యపోతానని మోదీ అన్నారు. తన వెనుక దేవుడి ఉండి కఠినమైన సమయాల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి ప్రసాదిస్తాడని ప్రధాని వివరించాడు. తాను కఠినమైన నిర్ణయాలు తీసుకోనని, సరైన నిర్ణయాలే తీసుకుంటానని ఇంటర్వ్యూలో చెప్పారు. తన దృఢ సంకల్పం దేవుడిచ్చిన గిఫ్ట్ అని అన్నారు. ఏలాంటి రాజకీయ నేపథ్యంలోని పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకుడిని కావడం ఏంటని.. నిజంగా వింతంగా అనిపిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. తన తల్లి చదువుకోలేదని, రాజకీయ నేపథ్యం కూడా లేదని అలాంటి పరిస్థితుల నుంచి దేవుడు తనను ప్రజలకు సేవచేయడానికే పుట్టించాడని మోదీ వివరించాడు. 140 కోట్ల దేవుళ్లను ఆయన పూజిస్తానని ఇంటర్వ్యూలో అన్నారు. వారే నాకు ఇంత శక్తిని ప్రసాదిస్తారని ప్రధాని చెప్పుకొచ్చారు.

సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను సైతం విచారణకు తీసుకురావాలని సమన్లలో పేర్కొన్నారు. హోంమంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది.

ఎన్నికలు వచ్చినపుడల్లా బెదిరింపులు

హైదరాబాద్:

ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఫుమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢల్లీపోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఢల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణలో భాగంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఢల్లీ పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు సీఆర్పీసీ 91 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అమిత్ షా వీడియో ఎడిట్ చేసి వైరల్ చేసినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కూడా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢల్లీలో స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరికి సమాన్లు పంపారు. మే 1న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

మొదటిపేజీ తరువాయి

ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో 271 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 622 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. ఏప్రిల్ 26న నామినేషన్లను పరిశీలించారు. అత్యధికంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో 114 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ తర్వాత చేవెళ్లలో 66 మంది, పెద్దపల్లిలో 63 మంది, భువనగిరిలో 61 మంది, సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో చెరో 57 మంది, నల్లగొండలో 56, మెదక్ 54, కరీంనగర్ 53, వరంగల్ 58, ఖమ్మం 45, మహబూబ్‌నగర్ 42, నిజామాబాద్ 42, జహీరాబాద్ 40, నాగర్ కర్నూల్ 34, మహబూబాబాద్ 30, ఆదిలాబాద్‌లో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు 24 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 21 మంది నామినేషన్లను అధికారులు ఆమోదించారు.

సరిహద్దుల్లో రక్షణ కంచెలు

మొదటిపేజీ తరువాయి

కాల్పుల మోతలతో రక్తసిక్తమయ్యే అటవీ ప్రాంతాలు అక్కడ నివశించే ఆదివాసీలకు గుండెదడ పుట్టిస్తాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టుల నిర్మూలన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర బలగాలు అడుగులు వేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల, దుమ్మగూడెం మండలాలు ఛత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని ఆనుకొని ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ మే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికలపై మావోయిస్టుల ప్రభావం పడకుండా పోలింగ్ ఎలాంటి అలజడి సంఘటనలకు చోటులేకుండా ప్రశాంతంగా జరిగేలా అడవుల్లో అణువణువునా గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలు అనుమానిత గ్రామాలలో పహారా కాస్తున్నాయి. ఓ విధంగా కడుపుకు తిండి, కంటిపై కునుకు లేకుండా రేయింబవళ్ళు పోలీసులు కాపలా కాస్తున్నారు. చిన్న సంఘటనకు కూడా తావులేకుండా నిఘువర్గాలు అప్రమత్తమై మావోయిస్టు కొరియర్ వ్యవస్థపై దృష్టి పెట్టాయి. నిఘా వర్గాల సమాచారంతో అనుమానిత వ్యక్తులపై పోలీసులు డేగకన్ను వేసి ఉంచారు.

వరుస ఎన్‌కౌంటర్లతో వణుకు

దండకారణ్యం వరుస ఎన్‌కౌంటర్లతో వణుకు పుట్టిస్తోంది. మావోయిస్టులకు, పోలీసులకు నడుమ జరుగుతున్న ఆధిపత్య పోరులో అటవీప్రాంత ఆదివాసీలు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. మరోవైపు ఆకులు రాలే వేసవి కాలం అన్నలకు (నక్సల్స్‌కి) గండం అన్నట్లే ఎదురుకాల్పుల్లో నక్సల్స్ పిట్టల్లా రాలిపోతున్నారు. వరుస దెబ్బలతో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లుతోంది. దండకారణ్యంలో ఇటీవల జరిగిన నాలుగైదు ఎన్‌కౌంటర్లలో కలిపి 79 మంది మావోయిస్టులు మరణించారు. భారీగా కేడర్ నష్టపోయిన మావోయిస్టులు ప్రతీకారేశ్ఛతో రగిలిపోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మావోయిస్టుల నుంచి ముప్పు పొంచి ఉందని నిఘువర్గాలు భద్రతా బలగాలను అలర్ట్ చేశాయి. మావోయిస్టులు, పోలీసులు పైచేయి సాధించడం కోసం ఎత్తులకు పైఎత్తులు వేసుకుంటున్నారు. అడవుల్లో సంచరించే మావోయిస్టుల కదలికలు కనుగొనేందుకు భద్రతా బలగాలు డ్రోన్లు ఉపయోగిస్తుంటే, పోలీసుల కంట పడకుండా మావోయిస్టు కీలక నేతలు సొరంగాల్లో తలదాచుకుంటున్నట్లు ఇటీవల తేటతెల్లమైంది. ఇరుపక్షాలు అధునాతన ఆయుధ సంపత్తితో యుద్ధానికి సిద్ధమౌతున్నాయి. చావోరేవో అన్నట్లుగా తలపడుతున్నాయి. కాల్పులతో దండకారణ్యం దద్దరిల్లుతోందని చెప్పవచ్చు.

నిఘా నీడలో మన్యం

పార్లమెంట్ ఎన్నికల వేళ మావోయిస్టు ప్రభావిత తెలంగాణ సరిహద్దు మన్యప్రాంతాలు భద్రతా బలగాల నిఘా నీడలో కాలం వెళ్ళదీస్తున్నాయి. ప్రత్యేక బలగాలు అడవుల్లో అన్నల కోసంఅణువణువు గాలిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్లు చోటుచేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు భద్రతా బలగాలు మావోయిస్టు ప్రభావిత గ్రామాలపై కన్నేసి ఉదయం, సాయంత్ర వేళల్లో గస్తీ తిరుగుతున్నాయి. ఇంకోవైపు లోకల్ పోలీసులు, సీఆర్‌పిఎఫ్ సిబ్బంది కలిసి రహదారులపై ప్రధాన కూడళ్ళలో కాపుగాచి వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేస్తూ అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఆరా తీస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్ళే నాయకులకు పోలీసులు సూచనలు చేస్తున్నారు అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలోకి నాయకులు వెళ్ళరాదని పోలీసులు ఆదేశాలు జారీచేశారు. మన్యంలో ప్రచార పర్వంపై ఖాకీలు నిఘా పెట్టారు.

కార్మికున్ని స్థానికున్ని ఎప్పటికీ మీవాన్ని..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే ఇంకా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని తెలిపారు. సింగరేణి కార్మిక సమస్యలు తెలిసి గుర్తిస్తాయి అవగాహన కలిగిన వ్యక్తిగా తనను ఆదరించాలన్నారు. హైదరాబాద్ కు చెందిన వీకెండ్ నాయకులకు సింగరేణి సమస్యలపై ఎలాంటి అవగాహన ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. సింగరేణి కార్మికుడిగా స్థానికుడిగా ఒక్క అవకాశం కల్పిస్తే కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తానని ఆయన కార్మికులను కోరారు. సింగరేణిలో పోయిన డిపెండెంట్ ఉద్యోగాలను తీసుకువచ్చి మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడుతానన్నారు. హైదరాబాద్ నాయకుల వల్ల ఎటువంటి అభివృద్ధి జరగదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా రేవంత్ రెడ్డి కనీస అవగాహన పరిజ్ఞానం లేకుండా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికి నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలనే కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు స్వచ్ఛందంగా ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ వారి సమస్యలను వివరిస్తున్నారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ కు చెందిన కార్పొరేట్ నాయకులకు కార్మికుల సమస్యలు ఎలా తెలుస్తాయని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుడి బిడ్డగా కార్మికులు ఆదరించి ఒక అవకాశం కల్పించాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రామ్మూర్తి పర్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు

కెటిఆర్ ఓ డ్రామా ఆర్టిస్ట్

మొదటిపేజీ తరువాయి



తనను గాలి తిరుగుడు అనడంపై బండి సంజయ్ మండిపడ్డారు. 'నీ అయ్య లేకపోతే నీ బతుకు ఏంది?' అని కేటీఆర్‌ను నిలదీశారు. తాను జనం కోసం పోరాడానని.. కేటీఆర్ అమెరికాలో చిప్పలు కడిగాడని విమర్శించారు. ఎన్నికలు వస్తేనే కేంద్ర పాలిత ప్రాంతం గుర్తుకు వస్తుందన్నారు. 'నీ అవినీతిని బయట పెడుతానన్నారు. ఇప్పటికే నీ చెల్లె జైలుకు పోయింది. మేం రాముడి వారసులం. మీరు బాబర్ వారసులు' అంటూ కేటీఆర్‌పై బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

ప్రజల్లో గదందరగోళం వల్ల మాకు మేలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బడా భాయ్ మోదీ.. ఛోటా భాయ్ రేవంత్ మధ్య తెలంగాణలో తీవ్ర గందరగోళం నెలకొందని న్యూస్ 24 సర్వే వెల్లడిరచినట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని అంచనా వేస్తున్నారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం బీఆర్ఎస్‌కు 8 సీట్లు వస్తాయని తేలింది. అయితే ఈ 8 సీట్ల నుంచి 13, 14 గెలిచేందుకు కష్టపడుదాం అని పార్టీ కేడర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం.. బీఆర్ఎస్‌కు 8, కాంగ్రెస్‌కు 2, బీజేపీకి 6, ఎంఐఎం ఒక స్థానంలో గెలుపొందే అవకాశం ఉందని తెలిపింది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని న్యూస్ 24 చానెల్ చెప్పింది. అదే జరిగింది.

ఛత్తీస్‌గఢ్ ఘోర రోడ్డుప్రమాదం..

మొదటిపేజీ తరువాయి

ఫ్యామిలీ ఫంక్షన్ కు వెళ్లొస్తున్న క్రమంలో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు.. హైవేపై ఆగి ఉన్న కారును ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది. కాగా.. కర్ణాటకలో జరిగిన రథం ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. విజయపుర జిల్లాలో లచ్యన గ్రామంలో ఆదివారం ఓ ఆలయం వద్ద రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఉత్సవంలో ఇద్దరు వ్యక్తులు రథ చక్రాల కిందపడి మరణించారు. మృతులు బందు కటకదొండ (35), సోబు షిండే (55)గా గుర్తించారు. గ్రామంలోని ఆరాధ్యదైవం శ్రీ సిద్దలింగ మహారాజుకు చెందిన రథాన్ని తిలకించేందుకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. తొక్కిసలాట జరగడంతో కొందరు రథచక్రాల కింద నలిగిపోయారు. ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలవ్వగా.. ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.

రఫాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

మొదటిపేజీ తరువాయి

ఇజ్రాయెల్ జరిపే దాడుల నుంచి తప్పించుకునేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు రఫాలో తలదాచుకుంటున్నారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణకు సంబంధించి ఈజిప్ట్ ఆతిథ్యం ఇచ్చిన హమాస్ నాయకులతో చర్చలు జరిగే అవకాశం ఉన్న సమయంలో ఈ బాంబు దాడి జరిగింది. హమాస్ ను నిర్మూలించేందుకు ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో ఇప్పటి వరకూ 34 వేలమందికి పైగా పాలస్తీనా పౌరులు మరణించారు. వీరిలో 70 శాతం మంది వృద్ధులు, పౌరులతో పాటు 90 మందికి పైగా జర్నలిస్టులు ఉన్నారు. ఉన్నారు. 23 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఖలీల్ అల్-హయా నేతృత్వంలోని హమాస్ అధికారులు కాల్పుల విరమణ ప్రతిపాదనపై చర్చిస్తారని, ఇందులో ఖతార్, ఈజిప్ట్ మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నాయని హమాస్ అధికారులు చెబుతున్నారు

తెలంగాణను ముంచి కోట్లు గడించారు

హైదరాబాద్, ఏప్రిల్29 (నినాదం):

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం సోమవారం గజ్వేల్ నియోజకవర్గం కొండపాకలో కోలాహలంగా మొదలైంది. ప్రచారానికి వచ్చిన రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి నర్సిరెడ్డి, మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్,మాజీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ భూంరెడ్డి తదితరులకు కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు ఘన స్వాగతం పలికి, వారిని సత్కరించారు. అనంతరం కొండపాక సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కొండా సురేఖ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలిసి ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, కొండపాక మాజీ సర్పంచ్ చిట్టి మాధురి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వాసవి లింగరావు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంక్ష, లీలావతి, మల్లిఖార్జున్, హరీఫ్, వెంకట్, ఆనంతుల నరేందర్, చిన్న శ్రీనివాస్, మహదేవ్, చిరంజీవి , ఎరుపుల మల్లేశం, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను ముంచారు-

*** మంత్రి సురేఖ**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండ్ కో తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి, కోట్ల రూపాయలు కొల్లగొట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంటు ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం కొండపాకలో కార్నర్ మీటింగ్ లో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. కెసిఆర్ కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల వంటి ప్రాజెక్టులలో కోట్ల రూపాయల పర్సెంటేజీలు తీసుకుని, వారి అవసరాల నిమిత్తమే పనులు చేశారని విమర్శించారు. మాజీ సీఎం కెసిఆర్ బయటి వ్యవహారం చక్కదిద్దితే, ఆయన కుమారుడు కేటీఆర్ షాడో సీఎంగా పనిచేశారని విమర్శించారు. ఆయా పనులకు సంబంధించి వారిని ప్రశ్నిస్తే తప్పించుకునే వారన్నారు. మంచి జరిగితే ఇది మావల్లే సాధ్యమైందని, చెడు జరిగితే ఎదుటి వాళ్ల మీదకు నెట్టేలా రాజకీయం చేశారని విమర్శించారు. ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ నియోజకవర్గానికి విచ్చేసిన తనకు ఈ ప్రాంతాన్ని కెసిఆర్ ఏం అభివృద్ధి చేశాడో? కనిపించలేదన్నారు. కనీసం రోడ్లు కూడా సరిగా వేయించలేని కెసిఆర్ ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా పాలించాడో? ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాళేశ్వరం చూస్తే కృంగిపోయింది, మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ అయింది. కాళేశ్వరం ప్రాజెక్టును కరెక్టుగా డిజైన్ చేసి ఉంటే తెలంగాణ ప్రజలంతా సంతోషించే వారిని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆమె కోరారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

వల్లకాడు చేసిండు..

*** మైనంపల్లి హనుమంతరావు**

మెదక్ ను మాజీ మంత్రి హరీష్ రావు వల్లకాడు చేశాడని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విమర్శించారు. ఎంపి అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండపాక కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు హరీష్ రావు కేవలం ఫోటోలకు ఫోజులిచ్చి, హైదరాబాదులో తేలేవాడని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో మార్కెట్ కమిటీలను కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు

చర్లలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఎన్నికల వేళ భయాందోళనలు పోగొట్టే ప్రయత్నం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): మావోయిస్టు ప్రభావిత చర్లలో పోలీసులు సోమవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల వేళ ప్రజల్లో భయాందోళనలు తొలగించడం కోసం పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతా బలగాలు కవాతు నిర్వహించినట్లు చర్ల సీఐ రాజువర్మ తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కుని ఉపయోగించు కోవాలని సీఐ కోరారు. మండలంలో ప్రశాంత ఎన్నికలకు రాజకీయ పార్టీలు, అన్నివర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ పాతచర్ల గాంధీసెంటర్, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, తహశీల్దార్ కార్యాలయం సెంటర్ మీదుగా తిరిగి పోలీస్‌స్టేషన్‌కి చేరుకొంది భారీసంఖ్యలో భద్రతా బలగాలు ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నాయి. సీఐ రాజువర్మ, ఎస్ఐలు సూరి, నర్సిరెడ్డి, సీఆర్‌పిఎఫ్ అధికారులు ఫ్లాగ్ మార్చ్‌కి అగ్రభాగాన నిలిచారు

మల్కాజిగిరి మరింత అభివృద్ధి

జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

వినాయక్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు

మల్కాజిగిరి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): మల్కాజిగిరి ని మరింత అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని వినాయక్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు సోమవారం వినాయక నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో పిట్ల నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా కరపత్రాల పంపిణీ చేస్తూ, ఇంటి ఇంటికి ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తుందని, ప్రతి పేదవారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తామని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు చెయ్యి గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక ప్రజల%అబ% కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ డివిజన్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

- నిజామాబాద్ పార్లమెంట్ బరిలో 29 మంది అభ్యర్థులు
- స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానం నుండి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మొత్తం 42 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, స్క్రూటినీ సందర్భంగా 10 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని గుర్తు చేశారు. మిగతా 32 మంది అభ్యర్థులలో ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, ఎన్నికల బరిలో 29 మంది అభ్యర్థులు మిగిలారని వివరించారు. స్వతంత్ర అభ్యర్థులు ముత్యం రఘు, పోతు నాగార్జున్, పోతు రవి తమ నామినేషన్లను వాపస్ తీసుకున్నారని తెలిపారు. దీంతో ప్రస్తుతం నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీలో అర విందర్ ధర్మపురి (బీజేపీ), బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్ఎస్), జీవన్ రెడ్డి తాట పర్తి (కాంగ్రెస్), పుప్పాల లింబాద్రి (బీఎస్పీ), అబ్బగోని అశోక్ గౌడ్ (బహుజన లెఫ్ట్ పార్టీ), అలీ మన్సూర్ (అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ), కండెల సుమన్ (ధర్మ సమాజ్ పార్టీ), గుయ్య సాయి కృష్ణ మూర్తి (యుగ తులసి పార్టీ), గోలి నరేష్ (దళిత బహుజన పార్టీ), దేవతి శ్రీనివాస్ (బహుజన ముక్తి పార్టీ), భూక్యా నందు (విద్యార్థులు రాజకీయ పార్టీ), మొగిలి రాజ్ కుమార్ (ఇండియా ప్రజా బంధు పార్టీ), యోగేందర్ గట్ల (అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), ఆరె రాజేందర్ (స్వతంత్ర), కొత్తకొండ శక్తిప్రసాద్ (స్వతంత్ర), కోటగిరి శ్రీనివాస్ (స్వతంత్ర), గంట చరితా రావు (స్వతంత్ర), గోపి చంద్రయ్య (స్వతంత్ర), టుటుకూరు జీవన్ రెడ్డి (స్వతంత్ర), దేశబోయిన లక్ష్మీనారాయణ (స్వతంత్ర), బీబీ.నాయక్ (స్వతంత్ర), పాలమూరు సాయి నిఖిల్ (స్వతంత్ర), ప్రశాంత్ కట్రాజి (స్వతంత్ర), మాలావత్ విఠల్ (స్వతంత్ర), రాగి అనిల్ (స్వతంత్ర), రాపల్లి సత్యనారాయణ (స్వతంత్ర), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర), వేముల విక్రమ్ రెడ్డి (స్వతంత్ర), సయ్యద్ అస్గర్ (స్వతంత్ర) అభ్యర్థులు బరిలో ఉన్నారని కలెక్టర్ వివరించారు. కాగా, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు భేటీ అయ్యారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలను అనుసరిస్తూ అభ్యర్థుల పేర్లను బట్టి, అధికార తెలుగు భాష వర్ణమాల ప్రకారంగా క్రమ సంఖ్యా, గుర్తులు కేటాయించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన నామినేషన్ల ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియల్లో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్డీఓ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ ప్రజలంతా నా కుటుంబ సభ్యులు

- నా తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తా
- పార్లమెంట్ ప్రజానీకానికి వెలిచాల అభ్యర్థన
- నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్) థర్డ్ గ్రేడ్, దొంగ కల్వకుంట్ల తారక రామారావు మీడియా ముఖంగా వెలిచాల రాజేందర్ రావు ఎవరు అని అడుగుతున్నాడు అంట.. నాతో ఖర్చు పెట్టించి, అవసరం ఉన్నంత వరకు నన్ను వెంట తిప్పుకొని, ఎన్నికల్లో పోటీ చేయమని అభ్యర్థించి, చివరకు దొంగ బీఫారం ఇచ్చిన నీ అయ్య కెసిఆర్ ని అడిగితే నేనెవరో చెబుతాడని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ గడ్డమీద పుట్టి, ఇక్కడే చదివి, ఇక్కడ జనాల మధ్య పెరిగిన నా గురించి అమెరికాలో బాత్రూంలు కడిగిన కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, కరీంనగర్‌లో కాల్ మోపితే స్థానిక ప్రజలు కేటీఆర్ కు బడిత పూజతో స్వాగతం పలుకుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కరీంనగర్ నగరంలోని మంచిర్యాల రోడ్డు చౌరస్తా, భగత్ నగర్ చౌరస్తా, కాశ్మీర్ గడ్డ రైతు బజార్ ప్రాంతాల్లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్ లలో ప్రజల ఉద్దేశించి ప్రసంగించారు. తాను చిన్నతనం నుండి జగపతిరావు తనయుడుగా ఇక్కడ ప్రజలకు సుపరిచితుడునని, తన తండ్రి కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఇక్కడ ప్రజలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. తన తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేసేందుకే ఎంపీగా పోటీ చేస్తున్నానని, జగపతిరావు తన యుడుగా నీ ముందుకు వచ్చిన తనను హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి కరీంనగర్ ప్రకటిస్తున్న తనకు స్థానికుల నుండి వచ్చే ఆదరణ అమోఘమని, జీవితాంతం మీ ప్రేమను మర్చిపోనని, తన చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు కరీంనగర్ ప్రజల సేవకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. 35 ఏళ్ల క్రితం తన తండ్రి జగపతిరావు కట్టిన ట్యాంకుల నుండే నేటికీ కరీంనగర్ ప్రజల దాహార్తి తీరుతుందని గుర్తు చేశారు. కరీంనగర్ అభివృద్ధి పథంలో ఉంది కాబట్టే స్మార్ట్ సిటీ శాంక్షన్ అయిందని, దాన్ని తెచ్చింది నేనేనంటూ బోయినపల్లి వినోద్ సంకలు గుద్దుకుంటున్నారని విమర్శించారు. స్మార్ట్ సిటీ పేరుతో కేంద్ర నుంచి వచ్చిన నిధుల్లో బండి సంజయ్, వినోద్ లు 30శాతం వాటాను దొబ్బి తిన్నారని ఆరోపించారు. దేవుడు బొమ్మ పెట్టుకుని ఓట్లు అడిగే బండి సంజయ్ తానే శ్రీరామున్ని అనే భ్రమలో ఉన్నారని, కానీ సంజయ్ కి బుద్ధి, సిగ్గు, చదువు, సంస్కారం ఏ ఒక్కటి లేవని ఎద్దేవా చేశారు. కాశ్మీర్ గడ్డ మార్కెట్లో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,తన తండ్రి జగపతిరావు రెండు రోజులకొకసారి మార్కెట్కు వచ్చేవాడిని, వృద్ధుల వద్ద నుండి ఉన్న కూరగాయలు మొత్తం కొనుగోలు చేసి, ఇంటికి తీసుకొచ్చి వంట చేసి మళ్లీ వారికే భోజనం పంపించేవారని గుర్తు చేశారు. తన కుటుంబం మొదటినుంచి ఆర్థికంగా బలమైందని, ఎలాంటి చిన్న మచ్చ కూడా లేని తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. తాను ఎంపీగా గెలిచిన నెలలోపే పనులు ప్రారంభించి మూడు నెలల్లో మార్కెట్ భవనాన్ని పూర్తి చేసి రైతులకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు.

కెసిఆర్ లేని తెలంగాణను ప్రజలు

ఊహించుకోలేకపోతున్నారు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వర్ని రోడ్లో గల జనార్దన్ గార్డెన్లో మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల నిర్వహించిన లోక్ సభ సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి హాజరై మాట్లాడారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందని అందులో రూ.200 ఉన్న పెన్షన్ రూ .2000 చేశారని, కళ్యాణ లక్ష్మి 50 వేల నుంచి రూ. 1 లక్ష,16 రూపాయలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదనీ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకే ఎందుకు ఓటు వేయాలంటే అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలను ఆదుకున్నది కెసిఆర్ ప్రభుత్వమే అని అన్నారు. రైతులు పండించిన పంటలు ఎండిపోతున్నాయి, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో గెలిచి అందులో ఫ్రీ బస్సు తప్ప ఇప్పటివరకు ఏది అమలు చేయడం లేదు. మార్పు రావాలి మార్పు రావాలి అంటే నీళ్లు కరెంటు లేక మార్పు తీసుకురావడంపై ప్రజలు మండి పడుతున్నారు. మళ్లీ మార్పు రావాలని ప్రతి గ్రామాల్లో ముఖ్య మంత్రిగా కేసీఆర్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారనీ అయన తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదనీ కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే అట్ట అడుగున నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు ఆగస్టు 15న చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తున్నారు. లక్ష్మీ నరసింహ స్వామి మీద ఒట్టు బాసర అమ్మవారి మీద ఒట్టు అని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే డ్రామా చేసి గెలవాలని ఉద్దేశంతో ఇలాంటివి చేస్తున్నారనీ ఆరోపించారు. ప్రజలు ఈ నాలుగు నెలల్లో వచ్చిన మార్పును గమనించి బిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం మేయర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు సిర్ప రాజు, నాయకులు సుజాత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుదాం రవిచందర్, ఎనగందుల మురళి పాల్గొన్నారు.

ఫిర్యాదులు, సూచనలకై పరిశీలకులను సంప్రదించవచ్చు

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక

రంగారెడ్డి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) : చేవెళ్ల పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక సూచించారు. సాధారణ పరిశీలకులుగా రాజేందర్ కుమార్ కటారియా ఐఎఎస్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. చేవెళ్ల పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు జనరల్ అబ్జర్వర్ ను సెల్ నెంబర్ 7032666271 ద్వారా సంప్రదించవచ్చని, సూచించారు. అదేవిధంగా, పోలీసు పరిశీలకులుగా కాలు రామ్ రావత్, ఐపిఎస్ వ్యవహరిస్తున్నారని, సెల్ నెంబర్ 7032666272, ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.వ్యయ పరిశీలకులుగా, రాజీవ్ చావ్రా,ఐ.ఆర్.ఎస్, పి. సెంథిల్ కుమార్, ఐఆర్ఎస్, వ్యవహరిస్తున్నారని, రాజీవ్ చావ్రా సెల్ నెంబర్ 7032666274, పి. సెంథిల్ కుమార్ సెల్ నెంబర్ 7032666273 ద్వారా వ్యయ అబ్జర్వర్ లను సంప్రదించ వవచ్చని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు పార్లమెంటు నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని, సెలవు దినాలలో మినహాయించి మిగితా అన్ని రోజులలో నిర్ణీత సమయాలలో పరిశీలకులను సంప్రదించవచ్చని అన్నారు. ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా ఐఎఎస్ పోలీస్ పరిశీలకులు కాలు రామ్ రావత్, ఐపిఎస్, వ్యయ పరిశీలకులు, రాజీవ్ చావ్రా, ఐ.ఆర్ఎస్ లకు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న అబ్జర్వర్లకు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

జిహెచ్ఎంసి వారు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు నీటి సరఫరా మరిచారు

చలివేంద్రాలలో కాళీ డబ్బాలు దర్శనమిస్తున్నాయి - మండుటెండలో మిట్ట మధ్యాహ్నం ఒంటిగంట అయిన నీటి సరఫరాను మరిచిన జిహెచ్ఎంసి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ పరిధిలో వేసవి తాపానికి గురికాకుండా రహదారుల వెంట వెళ్లే వాహనదారులు కాలినడకన వెళ్లేవారు తమ దాహత్తి తీర్చుకొనుటకు జి హెచ్ ఎం సి కార్యాలయం వారు అనేక ప్రాంతాలలో రహదారుల వెంట చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి దాహార్తిని తీర్చుటకు కావలసిన నీటిని సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలు దాటినా సూరారం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద, టి ఎస్ ఐ సి సబ్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలలో కనీసము చల్లటి తాగునీరు కూడా సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేయడం అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే చలివేంద్రాలలో ఉదయం ఏడు గంటలలోపే కావలసిన నీటిని సమకూర్చుకుంటారు. కానీ జిహెచ్ఎంసి అధికారులు మాత్రం తాము ఏర్పాటు చేసిన చలివేంద్రాలలో ఎండ తీవ్రత నుండి దాహాన్ని తీర్చుకొనుటకు కావలసిన కనీస నీటిని కూడా సమకూర్చకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ప్రజలు భావిస్తున్నారు. నీటిని సరఫరా చేయలేని జిహెచ్ఎంసి అధికారులు ఆర్భాటంగా రోడ్ల వెంట చలివేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమే మిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు చలివేంద్రాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి దినం ఉదయం 8 గంటల్లోపు ఆయా చలివేంద్రాలకు కావలసిన చల్లని తాగునీటిని సరఫరా చేయాలని లేని పక్షంలో చలివేంద్రాలను మూసివేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ ధనమును ప్రజల కోసము ఖర్చు పెడుతున్నామని ఆర్భాటంగా జిహెచ్ఎంసి వారు ప్రచారం చేసుకుంటున్నా కానీ అమల్లో మాత్రం పూర్తిగా వైఫల్యం పొందుతున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. చలివేంద్రాలలో ఖాళీ డబ్బాలతో పాటు నీటిని అందించుటకు ఏర్పాటు చేసిన వ్యక్తులు సైతం ఏం పని లేకుండా ఖాళీగా కూర్చోవడం అధికారుల చేతకానితనానికి అద్దం పడుతుంది.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI
బషీర్‌బాగ్ బ్రాంచ్,
3-5-822 మరియు 3-5-822/బి, గ్రౌండ్ ఫ్లోర్, బషీర్‌బాగ్ నుండి కింగ్ కోఠి మెయిన్ రోడ్, పి.జి. కాలేజ్ ఆఫ్ లా ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్-500063
టెలి: 040-23234673 , 23237370, 23233508, ఇమెయిల్: Bashirbagh.telangana@bankofindia.co.in

అనుబంధం-4 (రూల్-8(1) చూడుము)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు **తేది: 04.09.2023**తో జారీ చేసిన డిమాండు నోటీసు ప్రకారము **రుణగ్రహీతలు/తనఖాదారులు: 1) శ్రీమతి ఎలిటన్ అనిత (రుణగ్రహీత),** ఇ.నెం. 1-6-174/22/హెచ్, డైరా జమిస్తాన్‌పూర్, బాపూజీ నగర్ ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500080, ఫోన్: 9948737569, **2) శ్రీ ఎలిటన్ ప్రభాకర్ యాదవ్ (సహ-రుణగ్రహీత),** ఇ.నెం. 1-6-174/22/హెచ్, డైరా జమిస్తాన్‌పూర్, బాపూజీ నగర్ ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500080 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **రూ. 31,01,776.54 + తేది: 16.08.2023** నుండి సాలూకు 11.35% చొప్పున లెక్కించని వడ్డీ (REPO+ MARKU P +BSP/BSD అనగా 9.35% + 2.00% (పొడిగించిన)) నెలసరిపై చక్రవడ్డీతో మరియు రుణగ్రహీతలు/తనఖాదారులచే తిరిగి చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. రుణగ్రహీతలు/తనఖాదారులు సదరు నోటీసులను స్వీకరించనందున రెండు దిన పత్రికలు అనగా తెలుగు మరియు ఇంగ్లీష్‌లలో డిమాండ్ నోటీస్ యొక్క పత్రికా ప్రచురణ **తేది: 07.10.2023**న చేయడమైనది.
సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు రుణ బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు ఈ క్రింద తెలిపిన **అస్తిని 23 ఏప్రిల్, 2024**న **స్వాధీనం చేసుకొనడమైనదని** రుణగ్రహీతలకు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 31,01,776.54 + తేది: 16.08.2023** నుండి సాలూకు 11.35% చొప్పున లెక్కించని వడ్డీ (REPO+ MARKU P +BSP/BSD అనగా 9.35% + 2.00% (పొడిగించిన)) నెలసరిపై చక్రవడ్డీతో మరియు రుణగ్రహీతలు/ తనఖాదారులచే తిరిగి చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతల/తనఖాదారుల దృష్టికి తేవడమైనది.
స్థిరాస్తి వివరణ:
న్యాయబద్ధ తనఖా: **1)** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, డైరా జమిస్తాన్‌పూర్ వద్ద ఇ.నెం. 1-6-174/22/హెచ్ ఆవరణములో 80 చ.గ.లు లేదా 66.88 చ.మీ.ల విస్తీర్ణములో గల పోర్షన్ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇ.నెం.1-6-174/22/హెచ్‌లోని భాగము, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఇ.నెం. 1-6-174/22/హెచ్‌లోని భాగము, **పడమర:** 40' వెడల్పు రోడ్డు. **2)** హైదరాబాద్, డైరా జమిస్తాన్‌పూర్ వద్ద ఇ.నెం.1-6-174/22/హెచ్ ఆవరణములో 80 చ.గ.లు లేదా 66.88 చ.మీ.ల విస్తీర్ణములో గల పోర్షన్ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఆస్తి, **దక్షిణం:** ఇ.నెం. 1-6-174/22/హెచ్‌లోని భాగము, **తూర్పు:** ఇ.నెం. 1-6-174/22/హెచ్‌లోని భాగము, **పడమర:** 40' వెడల్పు రోడ్డు.
1. ఎస్ఆర్ఓ చిక్కడపల్లి వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 900/2001, తేది: 09.04.2001
2. ఎస్ఆర్ఓ చిక్కడపల్లి వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1598/2001, తేది: 19.06.2001
ఇష్యూఎం: 01.02.2017, ఎంఓడి డాక్యుమెంట్ నెం. 339/2017 తేది: 02.02.2017, ఎస్ఆర్ఓ చిక్కడపల్లి.
తేది: 30.04.2024, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ Union Bank of India
దిల్‌సుఖ్‌నగర్ అష్టలక్ష్మీ టెంపుల్ బ్రాంచ్,
చిరునామా: రోడ్ నెం. 7, వాసవి కాలనీ, కొత్తపేట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500035.

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
ప్రదేశం: దిల్‌సుఖ్‌నగర్, తేది: 15.04.2024

దిగువవారికి: రుణగ్రహీతలు: 1(ఎ) శ్రీ రెడ్డి సుధాకర్ రెడ్డి, ఇ.నెం. 16-2-146/26, ఫ్లాట్ నెం. 503, లక్ష్మీ రెసిడెన్సీ, ఆనంద్ నగర్, మలక్‌పేట్, హైదరాబాద్-500036. **శ్రీ రెడ్డి సుధాకర్ రెడ్డి,** ఫ్లాట్ నెం. 201, ల్యాండ్‌మార్క్, మాధవ్‌నగర్, న్యూ సైదాబాద్, హైదరాబాద్. **1(బి) శ్రీమతి రెడ్డి దీపికా రెడ్డి,** ఇ.నెం. 16-2-146/26, ఫ్లాట్ నెం. 503, లక్ష్మీ రెసిడెన్సీ, ఆనంద్ నగర్, మలక్‌పేట్, హైదరాబాద్-500036. **శ్రీమతి రెడ్డి దీపికా రెడ్డి,** ఫ్లాట్ నెం. 201, ల్యాండ్‌మార్క్, మాధవ్‌నగర్, న్యూ సైదాబాద్, హైదరాబాద్.
సర్/మేడమ్,
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్

సంపాదకీయం

మోడీ నామ జపంతోనే ఎన్నికల ప్రచారం!

మోడీ నామ జపంతో ఎన్నికల ప్రచారం సాగుతోంది. మళ్లీ మోడీ రావాలన్న ఏకైక నినాదంతో బిజెపి ముందుకు వెళుతోంది. పదేళ్లో అనేకానేక సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటికి సమాధానం లేదు. మరనో ఐదేళ్లు అధికారం అప్పగిస్తే ఏం చేస్తారో కూడా హామీ లేదు. ఇకపోతే కాంగ్రెస్ మేనిఫెస్టోను, కాంగ్రెస్ ప్రతిపాదించిన హామీలను విమర్శిస్తున్న బిజెపి ఇందులో ఎదురుదాడి చేసే ప్రయత్నాలు తప్ప ప్రజలకు బలమైన హామీ ఇవ్వడం లేదు. ప్రధానంగా జిఎస్టీ, ఉద్యోగాల కల్పన, గ్యాస్, తదితర అంశాలపై సూటిగా సమాధానం చెపపడం లేదు. ఎంతసేపు అయోధ్య, ఆర్టికల్ 370 తొలగింపు వంటి వాటినే బిజెపి ప్రధానంగా ప్రస్తావిస్తోంది.కొద్ది ఏళ్ళ క్రితం వరకు తమది 'విలక్షణమైన పార్టీ' అని బిజెపి నేతలు గర్వంగా చెప్పుకొనేవారు. మిగిలిన పార్టీలు వ్యక్తుల చుట్టూ తిరుగుతూ ఉంటె బిజెపి మాత్రం విధానాలు, దేశ భవిష్యత్, ప్రజల శ్రేయస్సు ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటుండేది. వ్యక్తులు ఎంతటి గొప్ప వారైనప్పటికీ వారికి కొన్ని పరిమితులు ఉండేవి. కానీ మోడీ వచ్చాక ఆయన చెప్పిందే పార్టీలో ఓకే అన్న విధంగా తాయరయ్యింది.బిజెపిలో వాజపేయి, అద్వానీ తిరుగులేని నేతలుగా ఉన్న సమయంలో కూడా అంతర్గతంగా కీలక అంశాలపై గంభీరమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండెడివి.వారిద్దరూ ప్రతిపాదించిన అంశాలను సైతం కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించుకో గలిగేవారు. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఎన్నికలు కేవలం మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేం దుకు మాత్రమే జరుగుతున్నాయి. అంతకు ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదన్న చందంగా బిజెపి ప్రచారం సాగుతోంది. టూ పరోక్షంగా సంకేతాలిచ్చారు. కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ అవతార పురుషుడిగా కీర్తిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో 'ఇందిర ఇండియా ఇండియా ఇందిర' అని పేర్కొనడం ద్వారా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బారువా రాజకీయాలలో వ్యక్తి ఆరాధనను పరాకాష్ఠకు తీసుకెళ్లారు. కానీ నేడు పరిస్థితులు అంతకన్నా దారుణంగా మారుతున్నాయి. ప్రస్తుతం జరుగు తున్న ఎన్నికలకు బిజెపి విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక 'సంకల్ప్ పత్ర' అందుకు అద్దం పడుతుంది. ఇందులో కేవలం మోడీని పొగడడం తప్ప మరోటి కానరావడం లేదు. కాంగ్రెస్ హామీలను ప్రస్తావించడం లేదు. వారికన్నా బెటర్‌గా చేస్తామని చెప్పడం లేదు. కేవలం మోడీ..మోడీ..మోడీ అన్న నామ జపంతో ఎన్నికలను ముగించాలని చూస్తున్నారు. బిజెపి ఎన్నికల ప్రణాళికలను సైతం 'మోడీ గ్యారంటీలు'గా పేర్కొంటున్నారు. మోడీ సైతం ఇది మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేసుకుంటున్నారు. పార్టీలో అంతా ఆయనను ఓ గొప్ప నేతగా పేర్కొనడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ స్వయంగా ఆయన కూడా 'మోడీ ఉన్నారు కాబట్టి దేశం అభివృద్ధి చెందుతుంది. దేశం భద్రంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు' అన్నట్టు మాట్లాడుతున్నారు. తమ పార్టీ, ప్రభుత్వం కాకుండా తాను ప్రజలకు భరోసా అన్నట్లుగా వ్యవహరి స్తున్నారు. పార్టీకి అతీతమైన నేత గా చెప్పుకొనే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేస్తున్నట్లే కాగలదు. ఎన్నికల ప్రణాళికలో నిర్దుష్టమైన హామీలు, కార్యప్రణాళికలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయలేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఆందోళనలు, చైనా నుండి ఎదురవుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి తీవ్రమైన అంశాలను ప్రస్తావించే సాహసం చేయలేదు. కేవలం పక్షం రోజుల ముందు నియమించిన ఎన్నికల ప్రణాళిక కమిటీ ఓ ఎన్నికల ప్రసంగం మాదిరిగా 'సంకల్ప్ పత్ర'ను తయారు చేసినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా, మరింత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరే విధంగా అమలు పరుస్తామని, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడతామని, ఆయుధాలను దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకెడుతున్నామని.. ఇటువంటి కొన్ని అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి అంశాలను కీలకంగా ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దు కావడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో గత దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల ప్రణాళికలలో కనిపించే ఈ అంశాలు ఇప్పుడు ప్రస్తావించాల్సిన అవసరం ఏర్పడలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో శాంతిభద్రతలు మెరుగన్నట్లు పేర్కొనడం మినహా ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో అక్రమ వలసలను అరికట్టేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్ తయారు చేస్తామని 2019లో చేసిన హామీ గురించి ఇప్పుడు కనీసం ప్రస్తావించలేదు. ఈ విషయమై మాట్లాడేందుకు కూడా బిజెపి నేతలు ఎవ్వరూ సిద్ధపడటం లేదు. పైగా, ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో 'శాంతియుత పరిస్థితులు నెలకొల్పడం', రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించడం, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని దశలవారీగా ఉపసంహరించడం వంటి కొత్త అంశాలను ప్రస్తావించారు. 2019 ఎన్నికల ప్రణాళికలో 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల ప్రణాళికలో కనీసం ఆ అంశాన్ని ప్రస్తా వించనేలేదు. గత రెండు, మూడేళ్ళుగా రైతుల ఆదాయం గురించి బిజెపి నేతలు ఎవ్వరూ మాట్లాడటం లేదు. కనీసం వారి ఆదాయం ఏమేరకు పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వీలయినంతగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర పెంచుతామని స్పష్టతలేని హామీ ఇవ్వడం మినహా, రైతులు చేస్తున్న ఆందోళనల గురించి స్పందన కనిపించడం లేదు. ఈ క్రమంలో ప్రజలు పదేళ్లుగా మోడీని నమ్మారు. ఇప్పుడు కూడా నమ్మితే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా అన్నది బిజెపి నేతలు చెప్ఆపలి.

ప్రాంతీయ పార్టీల మనుగడపై బిజెపి దెబ్బ

ఇడి, సిబిఐ వేధింపులతో దెబ్బతీసే యత్నం

న్యూఢిల్లీ:

ఎట్టకేలకు బిజెపి కోరుకున్నట్లుగా అరవింద్ కేజ్రీవాల్ ఆయన పరివారం జైలుకు వెళ్లింది. హేమంత్ సోరేన్ కూడా జైలులోనే ఉన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేసీ కవిత కూడా జైలులోలనే ఉన్నారు. మొత్తంగా ప్రాంతీయ పార్టీల నేతలను భయపటెటడం ద్వారా బిజెపి దేశంలో బలమైన రాజకీయ పార్టీగా తిరుగులేకుండా చేసుకోవడం కోసం ఎత్తులు వేస్తోంది. బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తే మరింతగా వేదింపులు తప్పవన్న బయం కూడా ఉంది. దీంతో ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్ ఢల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగి పోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరప రాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడిరది. తెలుగు దేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిరదనడానికి నిదర్శనం. నిజానికి అరవింద్ కేజ్రీవ్రాల్ ఢల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడిరది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం.

నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

కాశ్మీర్‌లో భారీగా హిమపాతం

వర్షాలతో వరదల భయం

శ్రీనగర్

:

ఓ వైపు భారీ వర్షం ..మరోవైపు ఎడతెగక కురిసే మంచుతో జమ్మూకాశ్మీర్ వణికిపోతోంది. దీంతో అధికారులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ వర్షం కారణంగా నదులు, కాలువల నీటిమట్టం పెరిగింది. భారీ వర్షం కురియడంతో పాటు ఎగువ ప్రాంతాల్లో తెల్లవారు జామునుంచి మంచు వర్షం కురుస్తోంది. సోనామార్గ్‌లో తాజాగా కురిసిన మంచు 3 అంగుళాలకు పైగా పేరుకుపోవడంతో శ్రీనగర్–లు?? జాతీయ రహదారి మూసివేశారు. అంతేకాదు జోజిలా, సాధన టాప్, రజ్దాన్ పాస్, దావర్ గురేజ్, తులైల్ గురేజ్, మచిల్, కొంగ్‌దోరి, మెయిన్ గుల్‌మార్గ్, సింథాన్ టాప్, మొఘల్ రోడ్‌లలో కూడా భారీ హిమపాతం ముంచేసింది. కాశ్మీర్‌లో రానున్న కొన్ని రోజుల పాటు ఎక్కువ వర్షాలు, తేలికపాటి మంచు కురుస్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక్కడ కొనసాగుతున్న వర్షాల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే సోమవారంతో పోలిస్తే తీవ్రత, ప్రభావం తక్కువగానే ఉండబోతోంది. కొన్ని చోట్ల ఆకస్మిక వరదలు, తీవ్రమైన వడగళ్ల వాన, బలమైన గాలులు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. మే 1వ తేదీ వరకు జమ్మూ–శ్రీనగర్ హైవేపై ప్రయాణించవద్దని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కాశ్మీర్‌లో వరద ముప్పు ప్రమాదం లేదని కాశ్మీర్‌లోని నీటిపారుదల, వరద నియంత్రణ (ఐ అండ్ ఎఫ్‌సి) విభాగం ప్రజలకు హామీ ఇచ్చింది. వాతావరణ పరిస్థితిని తమ డిపార్ట్‌మెంట్ చురుకుగా పర్యవేక్షిస్తున్నదని, ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. జీలం నది, ఇతర నీటి వనరులలో నీటి మట్టాన్ని గంట ప్రాతిపదికన అంచనా వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.జీలం నది, చుట్టుపక్కల నివసించే ప్రజలు, పర్యాటకులకు శ్రీనగర్ పరిపాలన అధికారులు హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో వరద నియంత్రణ గది ద్వారా జారీ చేయబడిన ఫోన్ నంబర్లకు సంబంధించిన సమాచారం ఇవ్వాలి. ప్రతికూల వాతావరణం, హిమపాతం హెచ్చరిక కారణంగా కుప్వారాలో పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. విద్యార్థుల భద్రత దఅష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అయితే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది మాత్రం డ్యూటీలో ఉంటారు. ªాంబన్–గుల్ రహదారిపై ల్యాండ్ స్లైడ్లు నిరంతరం జరుగుతున్నాయి. అనేక కిలోమీటర్ల మేర భూమి కుంగిపోయింది. రాంబన్‌కు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెర్నోట్ గ్రామంలో ఇప్పటివరకు 100 కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ల్యాండ్ స్లైడ్ తరువాత స్థానిక పరిపాలనఅధికారులు చాలా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే ఈ ప్రాంతంలో వర్షాల కారణంగా, పరిస్థితి ప్రమాదకరంగా మారుతుంది. సంఘటన తర్వాత ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 60 వేల మందికి పైగా ప్రధాన నగరంతో సంబంధాలు కోల్పోయారు. ఇళ్లకు పగుళ్లు రావడంతో ప్రజలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భూమి కుంగిపోవడంతో పంటలు కూడా దెబ్బతిన్నాయని గ్రామస్తులు తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో కూడా ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. భూమి క్షీణించడం వల్ల, గూల్, రాంబన్ మధ్య రహదారి కనెక్టివిటీ పోయింది. 16 ఇళ్లు ధ్వంసమయ్యాయి. జమ్మూ యూనివర్శిటీలోని జియాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ప్రకారం, రాంబన్ జిల్లాలోని పర్నోట్ గ్రామంలో భూమి కుంగిపోవడానికి, పగుళ్లు రావడానికి కారణం చీనాబ్ నదిలో జరుగుతున్న టెక్టోనిక్ కదలిక కావచ్చు అని వాతావరణ శాఖా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంటే భూమి ఉపరితలం కింద అల్లకల్లోలం కావచ్చని చెబుతున్నారు.

సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు

సీబీఐ దర్యాప్తుపై స్టే కోరిన మమత ప్రభుత్వం
వ్యక్తుల ప్రయోజనాల కోసం కోర్టులను ఆశ్రయిస్తారా
తీవ్రంగా మందలించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ:

సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది. సందేశ్‌ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్‌మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై పశ్చిమబెంగాల్ తరపున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయకుండానే సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది' అని తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ.. హైకోర్టు వ్యాఖ్యలతో బాధపడితే రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరవచ్చని న్యాయస్థానం సూచించింది. అనంతరం వేసవి సెలవుల తర్వాత వాదనలు వింటామని పేర్కొంది. ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో ఈడీపై దాడి కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అక్రమంగా వ్యవసాయ భూములను ఆక్రమించుకొని చేపల చెరువులుగా మారుస్తుండటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలపై కూడా విచారణ చేస్తోంది. రేషన్ బియ్యం కుంభకోణం' కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే. నాటినుంచి షాజహాన్ కనిపించకుండా పోయారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్‌ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ స్థానిక మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదాస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంతో చివరకు ఫిబ్రవరి 29న షాజహాన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

ఎండల తీవ్రతతో జనంలో ఆందోళన

బయటకు రావాలంటేనే భయం

హైదరాబాద్:

తెలంగాణవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్నానికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదురోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ పరిస్థితులు ఉంటాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది. ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక–జెడ్ (ములుగు) 45.1, పాన్గల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్

కాంగ్రెస్‌లో చేరిన అమిత్‌రెడ్డి

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ వీడుతున్న నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. తాజాగా గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీప్‌దాస్ మున్షి నాయకత్వంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎప్పటి నుంచో నలుగుతున్న విషయానికి ఇప్పుడు క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్‌లో ఉంటున్న గుత్తా ఫ్యామిలీ ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి చేరింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ గుత్తా ఫ్యామిలీ కనీసం లోక్‌సభ ఎన్నికల్లోనైనా టికెట్ వస్తుందని భావించారు. అయితే అనూహ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో లెక్కలు పూర్తిగా మారిపోయాయి. అప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం తనకు లేదని నేరుగా అధినాయకత్వానికి చెప్పేశారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): ఎఆర్ఓలు, నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో సమావేశమైన ఎలక్షన్ అబ్జర్వర్లు చేవేళ్ళ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని చేవేళ్ళకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా, వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్రా, పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ చావ్రాలు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చేవేళ్ళ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎఆర్ఓలు, పోలీస్ అధికారులు, నోడల్ ఆఫీసర్లతో భేటీ అయ్యారు. రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పరిశీలకులతో భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నియమావళి అమలు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, రాజేందర్

నగర్, చేవెళ్ల, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు, వికారాబాద్ జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తున్నాయని, పట్టుబడిన నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఐడిఓసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి సైతం మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. మే 1, 2 వ తేదీలలో రెండవ దఫా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 85 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, దివ్యంగ ఓటర్లకు ముందస్తుగానే 12-డీ ఫారాలు అందించడం జరిగిందన్నారు. ఇంటి నుండి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న వారి ఓటును సేకరించేందుకు వీలుగా పోలింగ్ బృందాలను నియమించామని, ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ సేహ్న, వికారాబాద్ అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, ఉమా హారతి, ఎఆర్ఓలు, నోడల్ అధికారులు, డిసిపిలు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

30 లోగా వాహనాల త్రైమాసిక పన్ను చెల్లించాలి ఆర్టీవో వెంకట్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): వికారాబాద్ జిల్లాలో త్రైమాసిక పనులు చెల్లింపు వాహనాలకు చివరి తేదీ ఏప్రిల్ 30 న ముగుస్తుందని. వికారాబాద్ జిల్లా ఆర్టీవో వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు కావున వికారాబాద్ జిల్లాలో దాదాపు 5000 వాహనా లకు సుమారు రెండు కోట్ల వరకు బకాయిలుగా ఉన్నాయని వీటిలో ఎక్కువగా ట్రాక్టర్స్, ట్రాలీస్, భారీ వాహనాలు మధ్య చిన్న మున్సిపల్ వాహనాలు, ప్యాసింజర్, హార్వెస్టర్ రిగ్మోటిక్ వాహనాలు, గ్రామపంచాయతీ మున్సిపల్ వాహనాలు, ప్యాసిం జర్ స్కూల్ బస్సులు, సిసి బస్సులు ఉన్నాయని ఏప్రిల్ 30 లోపు పన్నులు మీసేవ ద్వారా చెల్లించాలని. చెల్లించని వాహనా లకు 200% అపరాధ రుసుము విధించబడుతుందని, మే ఒకటి తారీకు నుండి జిల్లాలో ప్రత్యేకత నిఖీలు నిర్వహించబడతాయని, కావున వాహనాదారులు మీ వాహన పన్ను ఏప్రిల్ 30లోగా మీసేవ కేంద్రాలలో చెల్లించాలని కోరారు ఇంకేమైనా సందేహాలు కార్యాలయ సిబ్బంది నెంబర్ 9843528441కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలియజేశారు.

మోడీ ప్రభుత్వంతోనే దేశంలో సుస్థిరపాలన సాధ్యం

బీజేపీ సీనియర్ నాయకులు వి. రాంబాబు

మల్కాజిగిరి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి బీజేపీ గెలవడం ఖాయమని, మోడీ ప్రభుత్వంతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని బీజేపీ సీనియర్ నాయకులు వి రాంబాబు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా సోమవారం మల్కాజిగిరి డివిజన్ ఓల్డ్ మిర్జాలగూడలో బీజేపీ సీనియర్ నాయకులు వి రాంబాబు ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, పాదయాత్రను నిర్వహించారు. బి రాంబాబు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేంద్ర ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నా నారబోయిన మహేష్ ముదిరాజ్, మల్లేష్, మంజుల, సత్యనారాయణ, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా భారీ మెజారిటీతో గెలవబోతుంది

కొండా విశ్వేశ్వర్ రెడ్డి
సతీమణి కొండా సంగీత రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 నినాదం న్యూస్: చేవెళ్ల ప్రాంత యువతకు కొండా కుటుంబం ప్రతినిత్యం అండగా ఉంటుందన్నారు కొండ విశేష రెడ్డి వారి సతీమణి కొండా సంగీత రెడ్డి. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రం లోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిం చిన భారతీయ జనతా యువమోర్చా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీత రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ప్రాంతంలోని యువతీ యువకుల అభివృద్ధి కోసం కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రతినిత్యం అండగా నిలుస్తారని భరోసాని ఇచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి కోసం కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్రమోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడం కోసం కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు అనివార్యమన్నారు. మోడీ చేసిన అభివృద్ధి దేశ ప్రజలందరికీ తెలుసని అందుకనే ఆయనను మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు యావత్ భారతదేశం ఎదురుచూస్తోందని కొండా సంగీతారెడ్డి తెలిపారు.

లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చి మోడీ దేశాన్ని అభివృద్ధి చేశారని ఆమె గుర్తు చేశారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుతంత్రాలతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిపై పైచేయి సాధించాలని కుట్రలు చేస్తున్నారని కొండా సంగీత రెడ్డి ఆరోపించారు. రంజిత్ రెడ్డి కుట్రలను చేవెళ్ల యువకులంతా సమర్థవంతంగా తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. మైనార్టీలను అడ్డుపెట్టుకొని రంజిత్ రెడ్డి గెలవాలని చూస్తున్నారని ఈ విషయాన్ని మైనార్టీలంతా గుర్తించి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు పలకాలని సంగీత రెడ్డి కోరారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, చేవెళ్ల మహేందర్, శరణారెడ్డి, విజయ్ ముదిరాజ్, తాండ్ర నరేష్, వడ్ల నందు వికారాబాద్ జిల్లాకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బిజెవైఎం సభ్యులు పాల్గొన్నారు.

సి-విజిల్ వినియోగించుకోవాలి : కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) : చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి-విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 108 ఫిర్యాదులు రావడం జరిగినదని తెలుపుతూ వచ్చిన మొత్తం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సరే సివిజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చు అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందనీ తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రజలు సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఎన్నికల ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ ..

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్ని కల అధికారి కలెక్టర్ జిల్లాలో జరగనున్న చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కొరకై రం గారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకాలన్ నం దు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 ఫిర్యాదు చేయవచ్చు అనిజిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. రిజిష్టర్ ఏర్పాటు చేసి వచ్చిన పిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయడం జరుగు తుందని తెలిపారు. ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక కోరారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చర్లపల్లి డివిజన్ శివ సాయి నగర్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంటి ఇంటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, ప్రచారం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేమురి మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు డప్పు గిరి బాబు, ప్రధాన కార్యదర్శి సార అనిల్, శివ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

• మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సంక్షేమం సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్ తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెం ట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా సుభాష్ నగర్ డివిజన్ లోని నరసింహ బస్తి, పాండు బస్తీ, దయానంద్ నగర్, సంతోష్ నగర్, ప్రియాంక కాలనీ, కృషి కాలనీలో శ్రీశైలం గౌడ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారి టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒకటై కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రయత్నం చేస్తున్నాయని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా మల్కాజ్ గిరిలో కాంగ్రెస్ గెలుపు ఆపలేరని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పట్ల ప్రత్యేక అభిమానం ఉందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజా రిటీ ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాల న్నారు. వేసవి కాలంలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో అధికారులు ఎటువంటి అలసత్వం చేసినా ఉపేక్షించమని అన్నారు. మల్కాజ్ గిరి ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ఎటువంటి అభి వృద్ధి పనులు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని, ఇప్పుడు ఆయనే ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రంగా రావు, నాయకులు గుంజ శ్రీనివాస్, టైగర్ రాములు, కుమ్మరి శంకర్, సంజీవ్, వాణి, వినోదమ్మ, మస్తా నమ్మ, నాగరాజు, బొబ్బ ప్రసాద్, గుబ్బల రమణ, రంగనాథ్, శ్రీనివాస్, తులసి తదితరులు పాల్గొన్నారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు చేవెళ్ల అభివృద్ధికి మలుపు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా బీజేపీ ధారూర్ మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో మండలం లోని కేరెల్లి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, అనిల్ గౌడ్, గిరి గౌడ్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): పార్లమెంట్ ఎన్నికల విధులను నిర్వహించే సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ సిబ్బందికి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ విచ్చేసి పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఎన్నికల విధుల్లో ఉన్నామని ఓటు వేయడంలో నిర్లక్ష్యం వహించకుండా తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకో వాలని అదనపు కలెక్టర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, పిడబ్ల్యుడి ఓటింగ్ విషయం లో గోప్యతతో నిర్వహించాలని తెలిపారు85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, 40% పైబడి ఉన్న అంగవైకల్య కలిగిన వారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే క్రమంలో పోలీస్, డిపిఓ, పోలింగ్ అధికారి, బూతు స్థాయి అధికారులతో పాటు వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పోస్టల్ బ్యాలెట్ శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, డిపిఓ జయసుధ, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎన్నికల మాస్టర్ ట్రైనర్స్ రామ్ రెడ్డి, వీరకాంతంలు పాల్గొన్నారు.

బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలి

- అంగన్ వాడిపై వేధింపుల అరికట్టి పని భారం తగ్గించాలి
- సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ

మల్కాజిగిరి, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ముఖ్యకార్యకర్తల సమావేశంను సోమవారం యాప్రాల్ వద్ద యూనియన్ కార్యదర్శి బి.శోభా రాణి అధ్యక్షత న నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కే ఉన్ని కృష్ణ పాల్గొని మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అంగన్ వాడి స్కూల్ కిరాయి గత 7 నెల నుండి ఇవ్వడం లేదు, దీనివల్ల టీచర్లు వారికి వచ్చే జీతం నుంచే కిరాయికి కెడుతున్నారు. జీతం కూడా గత రెండు నెలల నుంచి ఇవ్వలేదు, ఇదీ గాకుండా పెన్సిల్, పేపర్స్, జిరాక్స్ ,కూరగాయలు, గ్యాస్, డబ్బులు బకాయి ఉన్నది .దీనివల్ల అంగన్వాడి టీచర్లు మానసికంగా, ఆర్థికంగా కుమిలిపోతున్నారు. వెంటనే ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన బకాయి పడ్డ డబ్బులని చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడి టీచర్లతో ఎలక్షన్ డ్యూటీ సర్వే ఇలాంటి ఎక్స్ట్రా పనులు చేపిస్తున్నారు. ఆన్లైన్ పేరు మీద వారికి నిద్ర లేకుండా పని చేపిస్తున్నారని, దీనివల్ల వారి ఆరోగ్యం చెడిపోతుంది. వారి కుటుంబంలో కలహాలు పెరుగుతున్నాయి, ఈ పని చెయ్యకపోతే మెమోలు ఇస్తామని బెదిరిస్తున్నారు. అందుకనే అధికారులు అంగన్ వాడి టీచర్లపై వేధింపులు అరికట్టాలని తెలిపారు.

టెక్స్ అకాడమీచే ఉచితంగా కంప్యూటర్ కోర్సులు

కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 నినాదం న్యూస్: మ్యాన్‌పవర్ డెవలప్‌మెంట్ (ఎంబిఎ, ఎంసిఎ) కాలేజ్లో టెక్స్ అకాడమీ ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థులు, విద్యార్థినులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హులు గల విద్యార్థులు విద్యార్థినుల కోసం ఆన్‌లైన్ ధ్వారా సోమవారం పోటీ పరీక్షను నిర్వహించింది.ఎం.బి.ఎ,అండ్ ఎం.సి.ఎ చదువుతున్న విద్యార్థులు,విద్యార్థినులు భానోత్ నవీన్, లావణ్య, అవనేష్ పిడంపల్లిలు ఎంపిక ఆయనందుకు చైర్మన్ మల్యాల సతీష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాం టి ఉచిత కోర్సులు ప్లేస్‌మెంట్ అందించే డ్రైవ్‌లు సంకేతిక వికాసనికై ఖచ్చితంగా సహాయపడ తాయని, విద్యార్థినులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలని అన్నారు.కరస్పాండెంట్ ఎం. వెంకట నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు, విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాచకొండ లక్ష్మి విద్యార్థులు విద్యార్థినుల కోసం కోర్సులు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టెక్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని మోహన్ దాస్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ పాఠశాలను ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరా మారం125 డివిజన్ చంద్రగిరి నగర్ చౌరస్తాలో నవాబ్ నూతనంగా స్థాపించిన హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లా పూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ లో చేరిన విద్యార్థులకు నాణ్యమైన ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరెన్నో నూతన పాఠశాలలు నెలకొల్పి విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ నగర్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అన్వర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మీ బిడ్డను ఆశీర్వదించండి... పార్టీలకతీతంగా పని చేశా

- నాపై బయటి వ్యక్తిని పోటీకి పెట్టారు: ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) ఖమ్మం డిఆర్డీఏ కూరగాయల మార్కెట్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను... మీ వాడిని... ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ...ఈ జిల్లాలోనే రూ 3 లకు రోజు కూలీగా పని చేసినోడిని... మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచు కుంటూ అండగా ఉంటున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం డిఆర్ డీఏ వద్ద ఉన్న కూరగాయల సముదాయాన్ని సోమవారం ఉదయం సందర్శించి, కూరగాయల రైతులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలకతీతంగా పనులు చేసిన తనను దీవించాలన్నారు. జిల్లాలో 1986లో మొట్ట మొదటిసారిగా గ్రానైట్ ఫ్యాక్టరీ పెట్టి, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు. నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, ఏ కష్టమొచ్చినా ఆదుకునే తనను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్‌కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తన మీద బయటి నుంచి తీసుకువచ్చి పోటీకి పెట్టారని, తాను మీ వాడినని, జిల్లా బిడ్డనని పేర్కొన్నారు. రెండు సార్లు పార్లమెంట్‌కు పంపితే పార్లమెంట్ సాక్షిగా జిల్లా గొంతుకనై కేంద్రంతో కోట్లాడి, నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ సెంటర్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్29 (నినాదం న్యూస్): ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు చేతుల మీదుగా విదేశీ విద్యకు సంబంధించిన మై డ్రీమ్ అబ్రాడ్ స్టడీ సెంటర్ బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది. పేద వర్గాలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలని, ఖమ్మం లో ఇందుకు సంబంధించి స్టడీ సెంటర్ ప్రారంభించిన నిర్వాహకులను ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ యజమాని పెద్దప్రోలు మధుకుమార్, నామ భవ్యతేజ, సాయిరామ్, రావులపల్లి అవినాష్, సరిపూడి గోపీ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కెసిఆర్ రోడ్ షో

- మహబూబాబాద్ ఎంపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం
- జనసమీకరణపై బిఆర్ఎస్ ఫోకస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా చెప్పుకొనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పర్యటన ఖరారైంది. మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత గెలుపుని కాంక్షిస్తూ ఈనెల 30వ తేది మంగళవారం కొత్తగూడెం పట్టణంలో కెసిఆర్ రోడ్ షో నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ రోడ్ షో కార్యక్రమానికి భారీగా జనాన్ని తరలించడానికి బిఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు చేసుకున్నారు. రెండవసారి కవితని ఎంపీని చేయాలనే పట్టుదలతో గులాబీ నాయకత్వం పనిచేస్తోంది. కెసిఆర్ రోడ్ షో విజయవంతం చేయడం కోసం నియోజకవర్గాలు, మండల స్థాయిల్లో బిఆర్ఎస్ నాయకులు సన్నాహక సమావేశాలు ఏర్పాట్లు చేసి జనసమీకరణపై కేడర్‌కి దిశా నిర్దేశం చేశారు కెసిఆర్ పర్యటన సక్సెస్ అయితే జిల్లాలో పార్టీకి సరికొత్త ఊపు వస్తుందనే ఆశతో గులాబీ లీడర్లు ఉరుకులు, పరుగులు తీస్తున్నారు. ఈ రోడ్ షోకి మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం పరిధిలోగల ఇల్లందు, భద్రాచలం, పినపాక అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు.

తైక్వాండోకు ఎంపికైన వారికి శుభాకాంక్షలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 నినాదం న్యూస్: యజ్ఞ ఫౌండేషన్ వికారాబాద్ నుండి ఏషియన్ తైక్వాండో చాంపియ న్షిప్‌కు ఎంపికైన శ్రీశైలం, జేఈఈ మెయిన్స్‌కి ఎంపికైన సాయి మనీష్ రెడ్డి, తైక్వాండో బ్లాక్‌బెల్ట్ పొందిన సోనీ రాథోడ్లను అభి నందిస్తూ వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలం గాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ నియోజకవర్గ శాసనస భ్యులు, గడ్డం ప్రసాద్ కుమార్ వారితోపాటు వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మణుగూరు కోర్టు జడ్జి బదిలీ: బాధ్యతలు చేపట్టిన నూతన జడ్జి

మణుగూరు ఏప్రిల్ 29(నినాదం న్యూస్) : మణుగూరు కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్తగా వచ్చిన జడ్జి సూరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. మణుగూరు కోర్టు హాల్ ప్రాంగణంలో బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు ఇద్దరు జడ్జీలను ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం కొత్తగా వచ్చిన జడ్జి సూరెడ్డికి పూలమాలతో స్వాగతం సుమాంజలి పలుకుతూ, పాత జడ్జి వెంకటేశ్వర్లు వీడ్కోలు పలికారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిర్రా రవికుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో మణుగూరు కోర్టులో విశేష సేవలు అందించిన జడ్జి వెంకటేశ్వర్లు ను అభినందించారు. న్యాయ సభల ద్వారా న్యాయ సదస్సుల ద్వారా పేదలకు న్యాయం అందించే విధంగా విశేష సేవలు అందించారని ఆయన కొనియాడారు. పేదలకు న్యాయం అందించే విధంగా కోర్ట్ ఆవరణంలో ఉచిత న్యాయ సలహాదా రులను నియమించి పేదలకు న్యాయం అందించే విధంగా సహాయపడ్డారని ఆయన అన్నారు. వందమంది దోషులకు శిక్ష పడ్డ పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడద నే లక్ష్యాన్ని సవాల్గా స్వీకరించారని ఆయన అన్నారు.

సమాజంలో జరుగుతున్న అనేక నేరాలు ఘోరాలు శాంతిభద్రతలు మహిళలపై లైంగిక దాడులు అనేక రకాలైనటువంటి కేసులపై ఎంతో నిబద్ధత న్యాయబద్ధంగా తీర్పులు ఇవ్వడం జరిగిందని ఆయన కొనియాడారు. న్యాయ దేవ త ముందు ఎవరైనా ఒకటే అనే నినాదంతో పని చేసి నేరస్తులకు రాజీమార్గంతో రాజీమార్గం చూపించారని ఆయన కొనియాడారు. సమావేశంలో కోర్టు న్యాయవాదులు కోర్టు సిబ్బంది కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి.. పోలీసుశాఖ అండగా ఉంది

చనిపోయిన పోలీసుల కుటుంబాలకు చెక్కులను అందజేసి ధైర్యం చెప్పిన ఎస్‌పి రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) : జిల్లాలో పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతోను, ప్రమాదవశాత్తు మరణించిన పోలీసుల కుటుంబ సభ్యులకు భద్రాద్రి కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజు సోమవారం చెక్కుల రూపంలో నగదు సహాయం అందజేశారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఏఎస్ఐ బి. కృష్ణ కుటుంబానికి చేయూత ఫండ్ ఒక లక్ష రూపాయలు, కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం. సైదేశ్వరరావు కుటుంబానికి భద్రతా ఎక్స్‌గ్రేషియా నగదు 8 లక్షల రూపాయలు, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీదేవి కుటుంబానికి భద్రతా ఎక్స్‌గ్రేషియా నగదు 8 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు.

మరణించిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులను ఎస్‌పి ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమను సంప్రదించా లని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వారికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరగా అందేలా కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

భట్టిని కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి

నేటి నుంచి అభ్యర్థితో కలిసి ప్రచారం చేయనున్న మంత్రులు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29(నినాదం న్యూస్): ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి గా ఎంపికకు సహకరించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని శాలువాతో సత్కరించిన ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రం లో నీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్యాంపు కార్యాలయంకు రాగా రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి క్యాంప్ కార్యాలయం వెళ్లి ఉపముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కచ్చితంగా ఖమ్మంలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని, అందరు కలిసి పనిచేసి అద్భుతమైన విజయం సాధించాలని అన్నారు. రఘురాం రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ రోజు నుంచి ప్రచారంలో పాల్గొంటానని హామీనిచ్చారు. ఈకార్యక్ర మంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, కునంనేని సాంబశివరావు కాంగ్రెస్ నేతలు మువ్వా విజయ బాబుతో తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు లభించక మృత్యువాత పడుతున్న వన్యమృగాలు

ఎండవేడికి అడుగంటిన భూగర్భ జలాలు



మణుగూరు ఏప్రిల్ 29 (నినాదం న్యూస్) : తీవ్రమైన ఎండలకు జనంతోపాటు వన్యప్రాణులు కూడా మృత్యువాత పడటం ఈ ఏడాదిలో అద్భుత ఆశ్చర్య సంఘటన. ఎన్నడూ లేని విధంగా ఎండలు మండిపోతున్నాయి అడవులు వాటంతటవే తగలబడిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు పగటివేలల్లో 48 డిగ్రీల పైబడి నమోదు అవుతున్నాయి. దీంతో జనం అధిక వేడి వడగాల్పులతో అల్లాడిపోతున్నారు. దీంతో భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోయాయి చెరువులు కుంటల్లో నీరు చుక్క నీరు లేక ఎడారి లాగా మృత్యువాత పడుతున్న సంఘటనలు పినపాక అభయ రమ్య ప్రాంతంలో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. త్రాగు నీరు లభించక అభయ అరణ్య ప్రాంతాల్లో క్రూర మృగాలు దాహంతో తల్లడిల్లు పోతూ అటవీ ప్రాంతంలో భీకరమైన అరుపులతో సందడి చేస్తున్నాయి. కొండప ప్రాంతాల్లో త్రాగునీరు లభించక మృత్యు ఘోషతో తల్లడిల్లిపోతున్నాయి. అటవీ ప్రాంతంలో ఎక్కడ చూసినా చిన్నచితక అడవి జంతువులు మృతదేహాలు కనిపిస్తూ దుర్వాసన వెదజల్లుతున్నాయి. వేసవి సీజన్లో సంబంధిత అటవీ సంరక్షణ శాఖ వాళ్ళు అటవీ ప్రాంతంలో వన్య మృగాల తాగునీటి కోసం నీటి తొట్లను ఏర్పాటు చేసేవాళ్లు. కానీ ఏడాది తాగినీటి కోసం కుళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో అరణ్య ప్రాంతాల్లో మృత్యు ఘోష వినబడుతుంది. అడవులకు నిప్పు అంటుకొని అటవీ ప్రాంతాలు మొత్తం తగలబడిపోవడం వన్యప్రాణులు తలదాచుకునే స్థలము లేక త్రాగునీరు లేక అల్లాడిపోతూ మృత్యు ఒడిలో ఒరిగిపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ప్రధాన రహదారులపై సంచరిస్తున్న వన్యప్రాణులు వాహనాలపై దాడులు చేస్తున్నాయి. అటవీ ప్రాంతంలో జీవించే మన్యం మృగాలు జింకలు దుప్పులు మనుబోతులు లాంటి వన్యప్రాణులు మైదాన ప్రాంతంలో సంచరించి రాత్రి వేళల్లో గ్రామాల్లో చొరబడుతున్నాయి. క్రూర మృగాలు గ్రామానికి సుదీర్ఘ ప్రాంతాల్లో సంచరిస్తూ రాత్రి వేళలో సంచరించే వారిపై మెరుపు దాడులు చేస్తున్నాయి. రాత్రి వేళల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బయటకు రావాలంటే భయపడుతున్నారు. పగటి వేళల్లో మండిపోయే ఎండలు వడగలుపులతో ఇంట్లోలలోనే శ్వే ద ధతీర్చుకుంటున్నారు. ఇదే పరిస్థితి మరికొంత కాలం గడిస్తే వన్యప్రాణులే కాదు మనుషులు సైతం మృత్యువాత పడాల్సిన పరిస్థితి ఏర్పడతాయని ప్రజలు భయంతో తలడిల్లిపోతున్నారు.

దొందూ.. దొందే.. చేతి గుర్తు చేయిచ్చింది కారూ....బేకారు చేసింది

- ముస్లిం మైనార్టీలకు చట్టసభలలో ప్రాతినిధ్యం కరువు
- ఇలాగైతే నోటా వైపు మొగ్గు
- తెలంగాణ తొలి ఉద్యమకారుడు, సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ

ఖమ్మం ఎప్రిల్ 29. నినాదం న్యూస్: తెలంగాణ రాష్ట్రం నుండి అసెంబ్లీలో , పార్లమెంట్లో ముస్లిం మైనార్టీల ప్రాతినిధ్యం రోజురోజుకు కరువవుతున్న నేపథ్యంలో మైనార్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు దొందూ.దొందే.చేతి గుర్తు చెయ్యిచ్చింది.కారు .బేకారు చేసింది. బీఆర్ఎస్ నుండి , కాంగ్రెస్ పార్టీ నుండి తెలంగాణ అసెంబ్లీలో ముస్లింల ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఇలాగైతే ముస్లిం మైనార్టీ వర్గాలు త మ రాజకీయ భవిష్యత్తు కోసం మరో ప్రత్యామ్నాయాన్ని అన్వేషించక తప్పదని తెలంగాణ రాష్ట్రంలో గల ముస్లిం మైనార్టీలు ప్రస్తుతం ఆలోచిస్తున్నారని తెలంగాణ తొలి ఉద్యమకారుడు , సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యులు తొలిసారిగా ఒక ముఖ్య మైనార్టీ మంత్రిగా లేకపోవడం శోచనీయమైన అంశంతో పాటు సిగ్గుచేటు గా ఉందని జహీర్ అలీ అంటున్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయన స్పందిస్తూ . ప్రస్తుత రాజకీయాలపై తీవ్రంగా విమర్శలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీ ఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీలు ముస్లిమ్ మైనార్టీలకు ఎన్ని సీట్లు కేటాయించారు ? మైనారిటీల జనాభా దామాషా ఎంతా? వారి కిచ్చిన సీట్ల లలో గెలుపు సాధ్య సాధ్యాలు ఎలా ఉంటాయి? పార్టీలు ఆలోచించాయా ? తెలంగాణాలో ముస్లిం మైనార్టీల శాతం 12, రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాలు 119 కాగా, కనీసం 6 సీట్లు ముస్లిమ్ మైనార్టీలకు ఇవ్వాలని కోరే అవకాశం కూడా ముస్లిమ్ మైనార్టీలు.గొంతు విప్పే దైర్యం చేయలేక పోతున్నారు. ఎస్‌సి, ఎస్టీలకు రాజ్యాంగం రిజర్వేషన్ల హక్కు కలిపించ కుంటే.ఈ రిజర్వేషన్ల ద్వారా రాజకీయా ప్రాతినిధ్యం లభించకుంటే. ప్రస్తుత పరిస్థితులలో ఎస్‌సిలు, ఎస్టీలు బాంచన్. దొర అంటూ జీవించి ఉండాల్సి వచ్చేది. కాంగ్రెస్స్ కూ, బీఆర్ఎస్‌కు గాని మైనార్టీలంటే ... ఏ విధమైన ప్రేమ అనేది లేదని. వారిని ఇంకా ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నారని.అనుకోవడానికి ఈ పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ 1 ముస్లిం మైనార్టీ కి అదికూడా ఎట్టి పరిస్థితుల్లోనూ గెలువలేని హైద్రాబాద్ కేటాయించడం, ముస్లిమ్ మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల కల్పనకూ హామీ ఇచ్చిన బీఆర్ఎస్ 17 లోక్‌సభ సీట్లలో ఒకటి కూడా ముస్లిం మైనార్టీలకు కేటా యించక పోవడం.... వెనుక ఎలాంటి సంకేతాలు కనిపిస్తున్నాయి? అర్థంకాని స్థితిలో ముస్లిం మైనార్టీలు లేరని జహీర్ అలీ అంటున్నారు. ఇలాంటి నేపథ్యంలో ముస్లిమ్ మైనార్టీలు నోటా కూ ఓటూ వేస్తే పోయేదేముంది? బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు హిందుత్వ వాదంతో హిందువుల ఓట్ల ఏకీకరణ చేసిన అనంతరం గుజరాత్ తదనంతరం ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ తదితరులు ఉత్త రాది రాష్ట్రాలలో విజయాలు సాధించి, దక్షిణాది రాష్ట్రాలలో మఖ్యంగా కర్నాటక రాష్ట్రాన్ని కూడా తన ప్రయోగా శాలగా ఎంచుకుంది. ఇది ఇక్కడ వికటించింది. బీజేపీ.. నినాదం.. సబ్ కా సాత్, సబ్‌కా వికాస్.. ముస్లిమ్ మైనార్టీలకు, క్రిష్టియన్లకు పైనా చెప్పుకున్న రాష్ట్రాలలో ఒక్క సీటు కేటాయించకుండా , మంత్రి వర్గంలో ఒక్కరికీ మంత్రి పదవి ఇవ్వన్నీ విధానం... విశ్వగురు కీ, కీర్తి కిరీటం ఎలా ధరింప చేస్తోంది? కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా పరోక్షకంగా బీజేపీ బాటలో... పోతున్నాయా? అనే అనుమానాల కూ తావునిస్తున్నాయి. ముస్లిమ్ మైనార్టీల పట్ల నిజంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రేమ ఉంటే.. తగిన విధంగా సీట్లు ప్రసాదించి, మంత్రి వర్గంలో ప్రాతి నిధ్యం కల్పించే వారు. అలా చేయకుండా. మైనార్టీల పట్ల సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తుంటే..మైనారిటీలు ఏమీ చేయాలి? సరే, అయితే అనుకోని నోటాకూ ఓటేస్తే సరి. లేకుంటే వ్యూహాత్మ కంగా మరో పార్టినో. ఇండి పెండెంట్ కో మద్దతు నిస్తే మంచిది. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తగిన ప్రాతి నిధ్యం లభించని జాతి కనుమరుగు కావటం ఖాయం. పలు పార్టీలు, పాలకులు అవలంబిస్తున్నా విధానాలకు వ్యతిరేకంగా. ఎస్‌సిలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు సంఘటితం కావాలి. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడు కోవాలి. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయాలి. మన సాదికారతకు.మన బహుజన రాజ్యం ఎర్పాటు చేసుకోవాలి అంటూ జహీర్ అలీ పిలుపు నిస్తున్నారు.

మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారు

- ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలి
- ఓట్ల కోసమే బిజెపి ఎస్సీ వర్గీకరణ డ్రామా
- మాదిగల వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్‌ను బొంద పెట్టాలి
- కాంగ్రెస్ నేత డాక్టర్ కోటా రాంబాబు

ఖమ్మం, ఏప్రిల్ 29, (నినాదం న్యూస్): జిల్లాలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోట అని మాదిగలు మరోసారి నిరూపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక దళిత ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసేందుకు బిజెపి, కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తోందని విమర్శించారు. బిజెపిలో ఏనాడు దళితులకు ప్రాధాన్యత నివ్వలేదని, రాష్ట్రపతులను సైతం దేవాలయాల గేటు కూడా తాకనివ్వని దారుణమైన చరిత్ర బిజెపిదని విమర్శించారు. బిజెపి నర నరాల్లో దళిత వ్యతిరేక భావజాలం ఉంటుందని అన్నారు. మహనీయులు త్యాగాలకనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తాం, రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న బిజెపికి ఈ ఎన్నికల్లో దళితులు, మాదిగ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ఆర్థిక భారాలను మోపినటువంటి బిజెపిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు దళిత సామాజిక వర్గానికి ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసీ, రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మను మోసం చేసిన కేసీఆర్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. లౌకిక వాదాన్ని మరచి మతపరమైన గొడవలకు దారితీసే బిజెపిని ఓడించి రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లా కంచుకోట అని గుర్తించి జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. వున్న ఏడు నియోజకవర్గాలు కాంగ్రెస్, కాంగ్రెస్ మిత్ర పక్షమైన సీపీఐ పార్టీ ఎమ్మెల్యేలుగా వున్నారని రాబోయే ఎన్నికల్లో మన పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రామసహాయం కుటుంబం తమ ఆస్తిలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ తమ భూములను పంచిన కుటుంబం అన్నారు. ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ బొందయ్య, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు, కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, బొబ్బిల్లపాటి బాబురావు, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మధిర మాజీ ఎంపీపీ యర్రగుంట లక్ష్మి రమేష్, టి.యం.హెచ్.డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కనకపుడి వీరస్వామి మాదిగ, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగ, వైరా నియోజకవర్గ ఇన్చార్జి నంద్రు వెంకన్న మాదిగ, మధిర నియోజవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకయ్య మాదిగ, ఖమ్మం నగర కన్వీనర్ కుక్కల కృష్ణ మాదిగ, రూరల్ మండలం అధ్యక్షుడు జంగం వెంకయ్య మాదిగ, కూసుమంచి మండలం అధ్యక్షులు చిన్న భద్రయ్య మాదిగ, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, మేకల రమేష్, రత్నబాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం..

- జానారెడ్డి కుటుంబానికి పనిచేయాలని నిర్ణయం
- ఎలాంటి డిమాండ్లు లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరాం
- కాంగ్రెస్‌కు మా వంతు ప్రచారం చేస్తాం
- మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి కుటుంబానికి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నామని, జానారెడ్డి తనయుడు నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం బేషరతుగా కృషి చేస్తామని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రకటించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని వాసవి భవన్లో 12 మంది కౌన్సిలర్లు, 15 మంది వార్డు ఇన్చార్జులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మా కుటుంబమని, మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. తమ చేరికను నిలిపివేశారని, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి డిమాండ్లు లేకుండా చేరామన్నారు. తన రాజకీయ జీవితం కాంగ్రెస్ తోనే ప్రారంభమైందని, కొన్ని కారణాలు, ఒత్తిడి వల్ల 7 సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ పార్టీలోకి మారామని, మేము ఏ ఒక్కరిపై అక్రమ కేసులు పెట్టలేదని, ఎవరికీ వేధింపులకు గురి చేయలేదని ఆయన స్పష్టం చేశారు. జానారెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు మా వంతు ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పిలిస్తే కలిసి పని చేస్తామని, లేని పక్షంలో రెండు రోజుల తర్వాత మా వంతు ప్రచారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం పని చేస్తామని, రఘువీర్ రెడ్డి ను అత్యధిక మెజార్టీ సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు మెరుగు రోశయ్య, తిరునగరు నాగలక్ష్మి, భార్గవ్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు బంటు రమేష్, ఇంద్ర గోవింద రెడ్డి, పత్తిపాటి సంజాత, నవాబ్, ఉదయ భాస్కర్, సాధిఖ ఖాదర్, ఉబ్బపల్లి వెంకమ్మ సోములు, దేవకమ్మ అయోధ్య, అమృతందుర్గా సత్యం, చీదల్ల సత్యవేణి శ్రీనివాస్, మలగం రమేష్, ఎండి అబ్దుల్ సలీం, నాయకులు కోలా వెంకన్న, ఉబ్బపల్లి మధుసూదన్ రావు, చల్ల వెంకట్ రాములు, గొంగడి సైదిరెడ్డి, ఎండి.తౌఫిక్, వేముల దుర్గారావు, పుప్పాల సుబ్బారావు, రేపాల రమేష్, నాగేంద్రచారి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కోలా వెంకన్న ముదిరాజ్, మెరుగు సంజయ్, సముద్రాల వినయ్, పూల నాగరాజు, కొల శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 18దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పద్మశాలిలు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి



మిర్యాలగూడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)
పద్మశాలిలు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని పద్మశాలి సంఘం నందిపహాడ్గ్రామ నూతన అధ్యక్షుడు రావిరాల ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం నందిపాడులో జరిగిన నందిపహాడ్ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎంపికైన ప్రకాష్ మాట్లాడుతూ నందిపహాడ్ పరిధిలో పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడాలని కోరారు.పద్మశాలి నాయకులు పిల్లలమర్రి రవికుమార్, తిరందాసు వేణు, పున్న రాములు, నామని సత్యనారాయణల పర్యవేక్షణలో జరిగిన ఎన్నికలలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసిన అనంతరం వారు మాట్లాడుతూ అందరూ కలిసి సంఘ బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.పద్మశాలి సంఘం,నందిపహాడ్ ప్రధాన కార్యదర్శిగా దోర్నాల శ్రీనివాస్,కోశాధికారిగా ఆంజనేయులు,కార్య నిర్వాహక అధ్యక్షులు గా పున్న సతీష్. స్టీరింగ్ కమిటీ కో కన్వీనర్ పున్న శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో 11వ వార్డ్ సభ్యులు గోవింద్ రెడ్డి, చిలుకూరి బాలు,శ్యాం, భావండ్ల పాండు స్టీరింగ్ కమిటీ సభ్యులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జనజాతర బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

- సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు గండ్ర, రేవూరి
- సభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే జన జాతర భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభా ప్రాంగణాన్ని సోమవారం భూపాలపల్లి, పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, రేవూరి ప్రకాశ్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారని, ఇట్టి సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు మండల కేంద్రంలో నిర్వహించబోయే జనజాతర బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సరేఖ, ధనసరి అనసూయ సీతక్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఏఐసీసీ ఇంచార్జీ దీపాదాస్ మున్షి, జాతీయ నాయకులు రోహిత్ చౌదరి తో పాటు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యే లు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలిరావాలని అన్నారు. ప్రధాని మోదీని ఓడించి, రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం ఖాయం

మిర్యాలగూడ, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
దేశంలోనే అత్యధిక మెజార్టీతో పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలవబోతున్నాడని పిసిసి ప్రధాన కార్యదర్శి పున్నా కైలాస్ అన్నారు. సోమవారం మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఉనికి కోల్పోయిందని, బిజెపి పార్టీ అడ్రస్ గల్లంతని కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రంలో బీజేపీ పార్టీతో కుంభకై కేసీఆర్ కూతురైన కల్వకుంట్ల కవిత కోసం ఐదారు స్థానాల్లో డమ్మి అభ్యర్థులను నిలిపి బిజెపికి సపోర్ట్ చేస్తున్న పరిస్థితి మనందరం చూస్తా ఉన్నాం. అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం ఎదురు చూస్తూ ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు పూర్తిగా న్యాయం జరుగుతుందని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాల కోసం పెద్దపీట వేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ్ నర్సింగ్ వెంకటేశ్వర్లు ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పార్లమెంట్ ఇన్చార్జి మెరుగు శ్రీనివాస్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్క రెడ్డి ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఖా,న్ ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, సీనియర్ నాయకులు జిల్లా వెంకటేశ్వర్ల, పొలగాని వెంకటేష్ గౌడ్, పరంగి పుల్లయ్య పోలిశెట్టి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించాలి

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)
లోక సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి అన్నారు .ఆదివారం అయన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నేరేడుచర్ల, గరిడేపల్లి ,చింతలపాలెం తదితర మండలాలలో పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మే 13వ తేదీ నిర్వహించనున్న పోలింగ్ సందర్భంగా ఓటర్ల కోసం చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ రోజు ఓటర్లు ఇబ్బంది పడకుండా నీడ కోసం టెంట్లు వేయించాలని, తాగునీరు, దివ్యంగా ఓటర్లకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.మట్టపల్లి వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేసి చెక్ పోస్ట్ నిర్వహణ తీరును పరిశీలించారు. హుజూర్ నగర్ లో స్ట్రాంగ్ రూమ్ తో పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని సైతం ఆయన తనిఖీ చేశారు.ఓటర్లందరికి ఓటర్ చీటీలు అందేలా చూడాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు పోలింగ్ లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే 13వ తేదీ లోక సభ ఎన్నికల పోలింగ్ నిర్వహించే విషయాన్ని ప్రత్యేకించి ఓటర్లందరికి తెలియజేయాలని అన్నారు. ఆయా మండలాల తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

సీపీఎం 18వ లోక్‌సభ ఎన్నికల ప్రణాళిక బుక్‌లెట్ విడుదల

- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి
- బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించండి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు శ్రామిక భవన్లో సిపిఎం 18వ లోక్సభ ఎన్నికల ప్రణాళిక బుక్లెట్ను రిలీజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ బందు సాయిలు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని భాజాపా ప్రభుత్వం గత పదివేల పరిపాలనలో మన దేశ, లౌకిక ప్రజాస్వామ్యక విలువలు అస్తిత్వ సంక్షోభంలో చిక్కుకపోయిన నేపథ్యంలో లోక్సభ ఎన్నికలు జరుగుతున్నాయి. రాజ్యాంగానికి మూల స్తంభాలైనా లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, ఆర్థిక సహాలంబన, సమైక్య భావన, సామాజిక న్యాయం, ఈ నాలుగింటిని మోడీ ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా ధ్వంసం చేసుకుంటూ వస్తుంది. పార్లమెంటులో ఉన్న మంద బలాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగ సంస్థలను అడ్డగోలుగా దుర్వినియోగం చేస్తూ మోడీ ఆయాములోని నియంతృత్వ మతోన్మాగా ప్రభుత్వం దేశంలో కార్మికులు, కష్టజీవుల మీద పాసిస్తున్న దాడులు తెగబడింది. మన దేశాన్ని ప్రపంచంలోనే అత్యంత అసమానతలు తో కూడిన సమాజంగా దిగజార్చింది. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశకర మత రాజకీయాలతో ప్రజలను విడదీస్తుంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి, బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించండి. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్యం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. లౌకిక తత్వాన్ని పరిరక్షించుకుందాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం. ఆర్థిక స్వాలంబనను కాపాడుకోవాలి. ధరల అదుపు, ఆహార భద్రత కల్పన, పటిష్ట ప్రజారోగ్య వ్యవస్థను రూపొందించుకుందాం. నిరుద్యోగ సమస్య పరిష్కరించుకుందాం. ఉన్నత విద్యా ప్రవేటీకరణ నిలుపుదల సార్వా జనీ నా విద్య హక్కు కల్పన కోసం కృషి చేద్దాం. సమైక్య స్ఫూర్తిని బలోపేతం చేద్దాం. రాష్ట్రాల హక్కులను పరిరక్షించుకుందాం. సామాజిక న్యాయం సాధించుకుందాం. అవినీతిని అరికడదాం. రైతాంగం తమ పంటను మొత్తం ఉత్పత్తి ఖర్చుల కన్నా కనీసం 50% అధిక ధరకు అమ్ముకునే హక్కును అమలు చేయాలి. కార్మికుల కనీస వేతనం చట్టబద్ధంగా నెలకి 26 వేల రూపాయలు వచ్చే విధంగా కృషి చేద్దాం. ప్రభుత్వ రంగాన్ని,పరిశ్రమలనుకాపాడుకుందాం. కొత్త పరిశ్రమలను నెలకొల్పుదాం. ప్రవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు సాధించుకుందాం. మౌలిక సదుపాయాల కోసం పోరాటం చేద్దాం. ఆర్థిక అభివృద్ధి ప్రజల కోసం ఉండాలి. ఆర్థిక అభివృద్ధి ప్రైవేటు కార్పోరేట్ల కోసం కాదు. ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి నిర్మాణాలు సాధించుకుందాం అని సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు సిపిఎం కమ్యూనిస్టు ప్రణాళికను వివరించారు. ఈ నెల 13న జరిగే పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్యం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెలిశెట్టి రాజయ్య, లక్ష్మి, రమేషు, శేఖర్, శ్రీధర్, కిరణ్, సారయ్య, ఉషా, రాజేశ్వరి, సౌందర్య, శంకరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మింగేసిన ఎండ

నూతనకల్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
ఎండలు మండిపోతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతతో వడదెబ్బకు గురై ఓ వృద్దుడు సోమవారం మృతి చెందాడు. నూతనకల్ మండల పరిధిలో సోమ్లతండా గ్రామం జాల్ తండ ఆవాసం గుగులోతు బిచ్య(65) రెండు రోజుల క్రితం వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

హెలిప్యాడ్ దిగే స్థలాన్ని పరిశీలించిన బాంబు స్క్వాడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
ఎలిప్యాడ్ దిగే స్థలాన్ని భూపాలపల్లి బాంబు స్క్వాడ్ సిబ్బంది పరిశీలించారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలో జన జాతర కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ దిగే స్థలంలో సోమవారం భూపాలపల్లి బాంబు స్క్వాడ్ సిబ్బంది పరిశీలించారు. మెటల్ డిటెక్టర్ తో చుట్టు ప్రాంతాలను పరిశీలించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన గుత్తా అమిత్ రెడ్డి, గుత్తా జితేందర్ రెడ్డి

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు, గుత్త వెంకటరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుత్తా అమిత్ తో పాటు మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గుత్తా అమిత్ రెడ్డి, జితేందర్ రెడ్డిలను కాంగ్రెస్ కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం తో పాటు కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అన్నదానం మహాదానం

- మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు

కోదాడ, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
మాలదారులకు అన్నదానం మహాదానమని కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణ పరిధి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో మాలధారులకు దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్నదాతలు రంజిత్, సీతారామ్మ,సూర్య ప్రకాష్ శోభారాణి దంపతులు జనార్ధన చారి నవ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కృష్ణ, మల్లెల అనంత చారివెంకటకృష్ణ, పుల్లయ్య, సతీష్, కృష్ణ, మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

దివ్యంగుల కేంద్రంలో పెళ్లిరోజు వేడుకలు, అన్నదానం

కోదాడ, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
కోదాడ. పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లో గల మానసిక దివ్యాంగుల కేంద్రంలో నడిగూడెం మండలం కాగిత రామచంద్ర పురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని – వెంకటరెడ్డి దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండ్లి రోజు వేడుకలను దివ్యాంగులు అనాధ చిన్నారుల మధ్య నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని వారన్నారు. దివ్యాంగులు, అనాధలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా 5000 రూపాయల నగదును నిర్వాహకులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో అలుగుపల్లి మాధవరెడ్డి నిర్వాహకులు ఉన్నారు.

కుటుంబ సర్వే వెంటనే పూర్తి చేయాలి

చింతపల్లి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న కుటుంబ సర్వే వెంటనే పూర్తి చేయాలని సిడిపిఓ లావణ్య కుమారి అన్నారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం జరిగిన సెక్టార్ సమావేశంలో అమె మాట్లాడారు. అంగన్వాడి ఉపాధ్యాయులు నెలవారీ నివేదికలను విధిగా సమర్పించాలని అన్నారు. ఎన్నికలు జరిగే వరకు కేంద్రాల్లో అంగన్వాడి ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల అధికారులు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. పోల్ చిట్టీ లను జాగ్రత్తగా పంపిణీ చేయాలన్నారు. అనంతరం ఆమె అంగన్వాడి ఉపాధ్యాయ చేత మెడిటేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ ,అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

కోదాడ, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
తెలంగాణ తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ సమక్షంలో సోమవారం ఎన్నుకున్నారు. అనంతగిరి మండలం పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్యగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ నూతన అధ్యక్షుడిగా షేక్ యాకూబ్ , ఉపాధ్యక్షుడిగా షేక్ లతీఫ్,ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అబ్బాస్, ఎన్నుకోన్నారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జానీ కార్మిక సోదరులు మాజీ ఉపసర్పంచ్ కమాల్,ఖాసిం, నాగుల్,హుస్సేన్ , లాల్ సాబ్, సైధా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక సదుపాయాల రూపకల్పనకు చర్యలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ స్టేషన్లను సోమవారం మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ మౌలిక సదుపాయాల కల్పించేందుకు పరిశీలించారు. పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలోని నాలుగు పోలింగ్ స్టేషన్లను, గాంధీ పార్కు ప్రాథమికొన్నత పాఠశాల తదితర స్టేషన్లచూసి కొన్నింటిలో విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ లేవని గమనించామని వాటిని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ నెల 24నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులుండటంతో వాటిని హ్యాండ్ ఓవర్ చేసుకున్నామని ఆయన అన్నారు. ఎన్నికలకు రెండు రోజులు అన్ని సౌకర్యాలు పూర్తి చేస్తామని తెలిపారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్లు శంకర్, భరద్వాజ్, జెఏలు పోషయ్యలున్నారు.

తొర్రూరుకు అదనపు కోర్టులు కేటాయించాలి

తొర్రూరు, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
తొర్రూరుకు కోర్టులను కేటాయించాలని తొర్రూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గణపురం రామకృష్ణ అన్నారు. ఆదివారం తెలంగాణా హైకోర్టులో రాష్ట్రవ్యాప్త బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల కన్వెన్షన్ లో మహబూబాబాద్, తొర్రూర్ అసోసియేషన్ ల తరపున ప్రముఖ న్యాయవాది, బార్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ తొర్రూరులో అదనపు కోర్టుల కేటాయింపు,స్టాఫ్ కొరత వంటి సమస్యలను ఫెడరేషన్ ఎదుట ప్రస్తావించారు. అందుకు కన్వెన్షన్ ఆర్గనైసర్స్ కూడా సానుకూలంగా స్పందించి సదరు సమస్యల పరిష్కారం దిశగా ఉమ్మడి కార్యాచరణను రూపొందిస్తామని, తీర్మానాన్ని హైకోర్టు చీఫ్ జస్టీస్ మరియు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చినట్లు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో రాష్ట్రం లోని 108 బార్ అసోసియేషన్‌ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని తమ,తమ ప్రాంత సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం దిశగా భవిష్యత్తులో ఐక్య కార్యాచరణను రూపొందించాలని తీర్మానించారు.

చరిత్రను తిరిగి రాసేలా మెజార్టీతో గెలిపించాలి..

- బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలి
- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి..

మిర్యాలగూడ, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్రను తిరగ రాసేలా రఘువీర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పిలుపునిచ్చారు సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ లో సిపిఎం నల్గొండ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు ఆ సమావేశానికి ఆయనతోపాటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్లతో దోస్తీ చాలా కీలకంగా మారిందని నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించి జిల్లా చరిత్ర పుటల్లో నిలపాలన్నారు. నాటి నుంచి నేటి వరకు నాతో ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో అనుబంధం ఉందని, నేడు రఘువీర్ రెడ్డి పోటీ చేయడం వల్ల మళ్ళీ కామ్రేడ్తో జత కలిసి రావాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల కలయిక ప్రజాస్వామ్య వాదులు హర్షిస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా చేయాలన్నారు. కమ్యూనిస్టులతో తనకు అనుబంధం, ఆత్మీయత మరువలేనిదని, ఇండియా కూటమిలో భాగంగా రఘువీర్‌రెడ్డి పోటీ చేయడం హర్షణీయమన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానంలో ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీ యోధులు రావినారాయణరెడ్డి మెజారిటీ దేశ చరిత్రలో నిలిచిపోయిందని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్ర పునరావృతమయ్యేందుకు కామ్రేడ్లు తమతో కలిసి కదం తొక్కాలన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు. ఆ సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోటీ చేసిన ప్రతీసారి తాను కూడా కమ్యూనిస్టులకు సహకరించి 1981లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు 20సీట్లు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించేందుకు దేశ వ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై పోరాటాలు చేస్తున్నామని, అందులో భాగంగానే తెలంగాణాలో 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్నారు. కేంద్రంలో బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. దేశ సంపాదన కులగొట్టి బడా బాబులకు అప్పజెప్పి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పదేళ్ల కాలంలో దేశం అప్పుల పాలయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, ఓటమి భయం పట్టుకుందని అందుకే మత విద్వేషాలు సృష్టించేలా ప్రచారం చేస్తున్నారన్నారు. దేశానికి పట్టిన మోడీ గ్రహణాన్ని వదిలించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహిళలకు రక్షణ ఉండాలంటే లౌకిక శక్తులను పార్లమెంటుకు పంపించాలన్నారు. మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి వివరించి

ప్రజల్లో చైతన్య తీసుకురావాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ సాధించేందుకు కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రధానంగా ఎస్ఎల్‌బీసీ, లిఫ్ట్ఇరిగేషన్లను పూర్తి చేసి సాగు నీటితోపాటు తాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, దబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాస%శీ%, కూనెడ్డి నాగిరెడ్డి, వారి పల్లి శేఖర్ రావు నేమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరి, నగరపు పాండు మధురమెట్ల వెంకటేశ్వరరావు మట్టపల్లి సైదులు, తోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

- అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి..

కోదాడ, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
సూర్యాపేట ఎమ్మెల్యే , మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుకోమని తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మోతే మండల కేంద్రంలో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎన్నికల పర్యటనలో పద్మావతి రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అనంతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, పలువురు నాయకులు మాట్లాడుతూ..టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని , ఆదివారం రోజు జరిగిన టిఆర్ఎస్ ర్యాలీ అట్టర్ ఫ్లాప్ అయిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి మాట్లాడేవి అన్ని కూడా అబద్ధాలేననీ తెలియజేస్తుందాన్నారు..ఇంత కాలం కనిపించని ఆయన ఇప్పుడు ఎంపీ ఎలక్షన్స్ లో వచ్చి మాట్లాడుతుంటే నలుగురు నవ్వుతున్నారు...ఈ 150 రోజుల పాలనలో ఈ నియోజకవర్గంలో మా మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ మరియు ఆర్ అండ్ బి రోడ్లు డబుల్ రోడ్లు కాకుండా డెవలప్మెంట్ విషయంలో వందల కోట్ల రూపాయలతో కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి సహకారంతో కృషి చేస్తుందన్నారు. అలాంటి అభివృద్ధి ప్రదాతలపై తప్పుగా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు.. నువ్వు అభివృద్ధి చేస్తే ఆ స్థాయిలో మెజార్టీ ఎలా వస్తది ఆలోచించుకో అని ప్రశ్నించారు... ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కొన్ని పరిస్థితుల కారణంగా అందుబాటులో లేకపోయినప్పటికీ నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి చేసి చూపిచ్చిందని అది ప్రజలందరికీ తెలుసన్నారు. మంత్రిగా ఉండి ఈ మండలానికి నియోజకవర్గానికి నువ్వు చేసింది ఏమీ లేదున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు,ఉపాధ్యక్షులు కృష్ణ నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,సీనియర్ నాయకులు బుర్రా పుల్లారెడ్డి,బుర్రా నరసింహారెడ్డి,వెంపటి వెంకటేశ్వరరావు,ఈదుల కృష్ణయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ నాగులు మీరా,మాజీ సర్పంచ్ మూతినేని కోటేశ్వరరావు,గ్రామ శాఖ అధ్యక్షులు సాదె కోటేశ్వరరావు,గొట్టుముక్కల బాబురావు,గాదె వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచొద్దు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
ఫిర్యాదులను పెండింగ్లో ఉంచవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన 11 మంది ఫిర్యాదు దారుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. సివిల్ వివాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సీఐ, ఎస్ఐలు పరిశీలించి చట్టపరంగా పరిష్కరించాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రజా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పి శ్రీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

బీజేపీ, ఏబీవీపీ మతోన్మాదమూక దాడిని ఖండించండి

వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన సదస్సు మీద ఫాసిస్టు బిజెపి, ఏబివి పి, కార్యకర్తల దాడులను దళిత, బహుజన, ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులు ఖండించాలని, సోమవారం కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో టి ఉప్పలయ్య మాజీ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, కె వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీ మార్గరెట్ లను లక్ష్యంగా చేసుకుని చేసిన బిజెపి దాడిని ఖండిద్దాం. ఇది కొద్ది మంది మేధావుల మీద జరిగిన దాడి కాదు, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి, బిజెపి దాని అనుబంధ విద్యార్థి సంఘాలు మతోన్మాద ముసుగులో రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ తన మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఎజెండాను బలవంతంగా ఈ దేశ ప్రజలపై రుద్దడానికి, ఇలాంటి దాడులకు పాల్పడుతుందని, తన విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన చాలామంది మేధావులను హత్యలు చేసి, కొందరిని జైల్లో పెట్టారని, ఈరోజు లౌకిక అభ్యుదయ రచయితలు కవులపై, మహిళలు అని కూడా చూడకుండా ఈ మతోన్మాద గుండాలు దాడులు చేయడాన్ని, పోలీసు యంత్రాంగం కూడా వారిపట్ల ఉదాసీన వైఖరి అవలంబించడం చాలా దారుణమని, ఇంతవరకు వారిని అరెస్టు చేయకపోవడం పోలీసుల తీరుకు నిదర్శనమని వెంటనే వారిని అరెస్టు చేసి, కేంద్ర యువ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, ఇతర రచయితలు కవులపై దాడులు చేసిన గుండాలపై ఎస్సీ , ఎస్టి అత్యాచార నిరోధక చట్టం కేసు నమోదు చేయాలని, వారు డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారం వచ్చినప్పటి నుండి దేశంలోని అనేక ప్రాంతాలలో, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై హత్యలు, అత్యాచారాలు, ప్రేమ వివాహం చేసుకుంటే కుల దురహంకార హత్యలు 50 శాతం పెరిగాయని,దళితులు తినే ఆహారం పైన, పెళ్లి ఊరేగింపుల పైన ఆంక్షలు విధిస్తూ మతోన్మాద గుండాలు తన తన ఫాసిస్టు మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, విద్యా కేంద్రంగా, ఉద్యమాలకు పుట్టినిల్లుగా, మేధావులకు నిలయంగా ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని, లౌకిక విలువల పట్ల బిజెపి దాని అనుబంధ సంస్థలకు ఉన్న అసలు రూపం బయటపడిందని, రాబోవు ఎన్నికలలో బిజెపి మతోన్మాద విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని వర్గాల ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేసి బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించేందుకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ కార్యచరణ రూపొందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, మాజీ జిల్లా అధ్యక్షులు జన్ను సాంబయ్య, హర్షం రామ్ కి, సదానందం, ఇస్లావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ పార్లమెంటు స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

సూర్యాపేట జిల్లా జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
నల్లగొండ పార్లమెంటు స్థానాన్ని టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. సోమవారం మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశానుసారం సూర్యాపేట పట్టణంలో కంచర్ల భూపాల్ రెడ్డి గెలుపు కొరకు గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. రైతు రుణమాఫీ చేయమంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ కౌన్సిలర్ ,తాహెర్ పాష జిల్లా నాయకులు ఆకుల లవకుశ, బత్తుల జానీ యాదవ్, అంగిరేకుల నాగార్జున ,ధరావత్ చక్రు నాయక్ ఇతరులు పాల్గొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్‌నే గెలిపించండి

- నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి
- రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్యేలు బిఎల్ఆర్, జయవీర్ రెడ్డి

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ నే గెలిపించాలని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభ, రోడ్ షోలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ లతో కలిసి ప్రచారసభలో మాట్లాడారు.దేశంలో బిజెపి ప్రజాస్వామ్యాన్ని హరించే విధంగాపరిపాలనకొనసాగిస్తుందని ఇది దేశానికి చాలా ప్రమాదకరమన్నారు. రాష్ట్రంలో నియంత కేసీఆర్ దింపిన విధంగా దేశంలో బీజేపీ ప్రభుత్వాన్నిగద్దెదించాలనిప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డి ని ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి –బిఎల్ఆర్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లు ప్రజలను కోరారు. తనను పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించినట్లయితే జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దేశజంలోనే ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల చరిత్రలో కానివినీ ఎరుగని అత్యధిక మెజారిటీ ని కాంగ్రేస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి కి అందించి నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నిజం చేసి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రానికే 40 ఏళ్ళు సుదీర్ఘ సేవలందించిన కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి ఆదరించి అఖండ విజయం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులై పనిచేయాలన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్,కొండేటి మల్లయ్య ధీరావత్

స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, మాడ్గులపల్లి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి పుల్లెంల సైదులు, దామిడి గోపాలకృష్ణారెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, మహమ్మద్ ఆగా షఫీ,రావు యల్లారెడ్డి, బట్టు మాధవరెడ్డి, మంగ యాదగిరి, ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, గమిని నిరంజన్ కట్టా శ్రీనివాస్ రెడ్డి సిధార్ధ రెడ్డి నర్సింహ వెంకన్న కల్లూరి వెంకట్ రెడ్డి లతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రైవేట్ టీచర్ల ప్రచారం

- ప్రవేట్ టీచర్లకు టార్గెట్ పెట్టేనా ట్రాస్మా యాజమాన్యం
- బోయినపల్లి గెలుపు కోసం ప్రవేట్ టీచర్లతో రహస్య సమావేశం
- గత పది ఏండ్లలో ప్రవేట్ టీచర్ల ని పట్టించుకోని బిఆర్ఎస్
- బిఆర్ఎస్ పార్టీపై ట్రాస్మా కి ఎందుకు ఇంత ప్రేమ
- పాఠశాల యాజమాన్యల ఒత్తిడికి గురవుతున్న టీచర్లు
- బడి ప్రచారమో ఎన్నికల ప్రచారమో అర్థం కాని అయోమయంలో తల్లిదండ్రులు

జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రవేట్ పాఠశాలల టీచర్లు ప్రచారం జోరుగా చేస్తున్నారు.. జమ్మికుంట పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకి గత 2రోజుల క్రితం ఓ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి అన్ని ప్రవేట్ పాఠశాలలో పనిచేసే టీచర్లు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపే లక్ష్యం గా పనిచేయాలని హుకుం జారీచేశారు..దీనితో పాఠశాలల యాజమాన్యం ఒత్తిడి లకు తలొగ్గి బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి మద్దతుగా సోమవారం జమ్మికుంట పట్టణంలోని పలు విధులలో బ్రోచర్ల తో ప్రచారం చేశారు.. టీచర్లందరూ ప్రచారం చేస్తూ వీధుల వెంబడి వెళ్ళగా అది గమనించిన తల్లిదండ్రులు ప్రతి సంవత్సరం వేసవికాలంలో కొత్త విద్యార్థుల అడ్మిషన్ల కొరకు తిరిగే విధంగా వస్తున్నారని తల్లిదండ్రులు వారి ఆహ్వానించగా తీరా వారు రాజకీయ పార్టీల బ్రోచర్లు పెట్టి బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేయాలని అడగడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా కంగుతింటున్నారు...అయితే ప్రచారం చేసే టీచర్ల కు కూడా ఎంతో కొంత ప్రచారానికి డబ్బు ఇస్తున్నట్లు ఒప్పందం చేసుకున్నారని సమాచారం..గడచిన 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఏ ఒక్కరోజు ప్రవేట్ పాఠశాలల టీచర్ల భవిష్యత్తు కోసం ఒక్క పథకం కూడా ఏర్పాటు చేసిన పాపన పోలేదు..అయిన పాఠశాలల యాజమాన్యం ఎన్నికల ప్రచారం చేయకుంటే ఎక్కడ తమని పాఠశాలల నుండి తీసివేస్తారో అని, మళ్ళీ ఉపాధి లేక రోడ్డున పడతామని బాధతో బిఆర్ఎస్ ప్రభుత్వం కోసం ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రాస్మా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు.... తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం, టీచర్లు, అధ్యాపకులు, విద్యార్థులు ఎన్నో రాస్తారోకోలు, రైలు రోకోలు, వంట వార్పులు, సకలజనుల సమ్మేలాంటి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని వారి జీవితాలను త్యాగం చేసినటువంటి ప్రైవేట్ విద్యా వ్యవస్థపై అధికారం రాగానే బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కన్నెర్ర చేసి ఎన్నో గురుకుల పాఠశాలలు పెట్టి ప్రైవేట్ విద్యాసంస్థల నడ్డి విరిగొట్టిన కూడా ఎందుకింత ప్రేమ ట్రాస్మా చూపిస్తుందో అర్థం కాక టీచర్లు, ప్రజలు అయోమయానికి గురై చర్చించుకుంటున్నారు.

సొంతగూటికి చేరిన గసికంటి అరుణ్ కుమార్

కరీంనగర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
బిఆర్ఎస్ నేత కరీంనగర్ పట్టణంలోని 26వ డివిజన్ యువ నాయకుడు గసికంటి అరుణ్ కుమార్ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో బీజేపీ కండువాను కప్పుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గసిగంటి అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ, 20 ఏళ్ల నుండి బిజెపి పార్టీలో ఎనలేని సేవలు అందించి గత పరిస్థితుల దృశ బీఆర్ ఎస్ పార్టీలో చేరి మళ్లీ తిరిగి సొంతగూటికి వచ్చిన చెదరని ప్రేమతో అదే ఆప్యాయత అభిమానం చూపించిన బండి సంజయ్ కి బిజెపి జిల్లా నాయకులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.కరీంనగర్ ముద్దుబిడ్డ బండి సంజయ్ అన్న నాయకత్వంలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, విజయవంతంగా రెండవసారి బండి సంజయ్ ని ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపే దిశగా యావత్తు పార్లమెంటు పరిధిలోని ప్రజలు కృషి చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ లో బండి సంజయ్ గారిని అత్యధిక మెజారిటీ ఓటుతో గెలిపించి ధర్మసంస్థాపన చేస్తామని తెలియజేశారు.ప్రస్తుత రాజకీయ సమీకరణాల దృశ్య దేశంలో మోడీ పాలన తోనే సస్యశ్యామల వాతావరణం ఏర్పడుతోందని, దేశానికి దేశ ప్రజలకు అండగా నిలిచే ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని మోడీ నాయకత్వంతో దేశం ఎన్నో రకాలుగా పురోగతి చెందుతుందని వికసిత భారతాన్ని నిర్మించుటలో బిజెపి పార్టీ దేశ ప్రజలను సమీకృతం చేసుకొని అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.అదే విధంగా అబద్ధాల ఆరు పథకాలతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, ఆరు పథకాలలో కేవలం రెండు పథకాలతోనే పబ్బం గడిపి పేరుకు మాత్రం ఆరు పథకాలు అందరివని చెప్పడం చాలా హాస్యాస్పదమని తెలిపారు.

మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ ఇంటింటి ప్రచారం

కరీంనగర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
నగరంలోని 55వ డివిజన్ మంకమ్మతోట లో మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేందర్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటు వేసి గెలిపించినట్లైతే కేంద్రం నుండి అధిక నిధులు తెచ్చేందుకు కృషి చేస్తాడని తెలిపారు. కరీంనగర్ నగరంతోపాటు నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో 55 వ డివిజన్ అధ్యక్షుడు గడమల్ల శ్రీనివాస్ తోపాటు, సముద్రాల బాబ్జీ, రాజ్ కుమార్, రమాకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకుడు బండి సంజయ్‌ని ఓడించండి

- సిపిఎం మద్దతు కోరిన వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
స్థానిక కోతి రాంపూర్ లోని ముకుందలాల్ మిశ్రా భవన్ సిపిఎం కార్యాలయానికి కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు వెళ్లి ఇండియా కూటమిలో భాగంగా సిపిఎం మద్దతు కోరారు. అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 10 సంవత్సరాలు పాలించిన బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయపబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. ఐదు సంవత్సరాలుగా కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ అభివృద్ధి నిరోధకుడిగా ఉన్నాడని కేవలం, కులం మతం, దేవుళ్ళ పేరు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని కరీంనగర్ అభివృద్ధికి నయా పైసా తేలేదని అన్నారు. సిపిఎం జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో ఉందని అందులో భాగంగానే కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, పార్లమెంటు స్థాయిలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి రాజేందర్ రావు గెలుపు కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని, మతౌన్మద బీజేపి నీ ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ,వామపక్షాలకు గ్రామీణ స్థాయి నుండి పట్టు ఉందని పేద ప్రజల అభ్యున్నతికి కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని, తనకు సిపిఎం మద్దతు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. కేసీఆర్‌లకు ఉద్యమ సమయంలో ఖర్చులకు డబ్బులు ఇచ్చింది తానేనని అన్నారు. ఇవన్నీ తెరవని కేటీఆర్ పిచ్చికుక్క కలిసిన రీతిగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఇదివరకు బిజెపి, టిఆర్ఎస్ లకు అవకాశం కల్పించారని, ఈసారి తనకు అవకాశం ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు బి ఆర్ ఎస్ నేతలు వలస పక్షులనీ తాను కరీంనగర్లో పుట్టి కరీంనగర్ లో పెరిగి కరీంనగర్ లోనే చదువుతున్న వాడినని కరీంనగర్ ప్రజల బాధలు తెలుసని అన్నారు. వామపక్ష పార్టీలు మద్దతిస్తు న్నందున తమ గెలుపు తద్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి,గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్,ఎడ్ల రమేష్ ,నరేష్ పటేల్, కాంగ్రెస్ జిల్లా పిసిసి ప్రధాన కార్యదర్శి పద్మాకర్ రెడ్డి నర్సింగరావు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడే పదవ తరగతి పరీక్షా ఫలితాలు

- టెన్షన్‌లో విద్యార్థులు
- పరీక్షలో ఫెయిల్ అయిన జీవితంలో గెలవాలి
- ఫెయిల్ అయితే జీవితంలో ఓడిపోయినట్టు కాదు
- తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్

జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
తెలంగాణలో మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలను నేడు ఎస్ ఎస్ సి బోర్డు విడుదల చేయనున్న నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని పాసైన ఫెయిల్ అయిన జీవితంలో ధైర్యంగా ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో 10 వ తరగతి పరీక్ష ఫలితాలు నేడు అనగా మంగళవారం ప్రభుత్వం విడుదల చేస్తున్న సందర్భంగా విద్యార్థులు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంత సంతోషంగా ఉంటారో ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా అదే పడకుండా రాబోయే రోజుల్లో తమ గమ్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు రూపొందించుకొని కష్టపడి కాకుండా ఇష్టపడి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని ప్రణవ్ తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ అయితే జీవితంలో ఫెయిల్ అయినట్టు కాదని బంగారు భవిష్యత్తు ఎంతో ఉంటుందని కాబట్టి మళ్లీ పరీక్షలు రాసి పాస్ అయ్యే అవకాశం ఉంటుందని ఆత్మవిశ్వాసం కోల్పోతే జీవితంలో అన్నీ కోల్పోతామని తల్లిదండ్రులు కూడా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. పరీక్ష ఫలితాలు రానున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆయన ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైంది

కరీంనగర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
అభివృద్ధికి నిధులు తేలేని అసమర్థ ఎంపీ బండి సంజయ్ అని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు కరీంనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కరీంనగర్లో బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కు మద్దతుగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ డివిజన్ ల్లో ప్రచారాన్నిహోరెత్తిస్తున్నారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ బిజెపిల వైఫల్యాన్ని ఎండగడుతూ వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. నగరంలోని 37వ డివిజన్, 55వ డివిజన్ లో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మరోసారి అభివృద్ధికి పట్టం కట్టాలని బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కే ఓటు వేసి బారి మెజార్టీ తో గెలిపించాలని కోరారు. వినోద్ కుమార్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమని కరీంనగర్ కు స్మార్ట్ సిటీ జాతీయ రహదారులు రైల్వే లైన్లు తెచ్చిన ఘనత వినోద్ కుమార్ దన్నారు.ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ అధ్యక్షులు అరె రవి గౌడ్ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మికుంట జన జాతర సభను విజయవంతం చేయాలి

- జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కి మద్దతుగా జమ్మికుంట ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జన జాతర సభకు ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలనీ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.జమ్మికుంట కాలేజీ మైదానం సభ ఏర్పాట్లను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ,మోడీ చేస్తున్న అవినీతికి వ్యతిరేకంగా ఎన్నికలో ప్రజలు తీర్పు ఇవ్వాలి. పది సంవత్సరాలనుండి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆస్తులు గుంజుకుంటుంది అని తప్పుదు ప్రచారం చేస్తున్నారు పదేలుగా బీజేపీ ప్రభుత్వమీ కదా దేశ సంపదను దోచుకుంటు అదనికి అప్పాజెప్పారు.మోడీ పది సంవత్సరాలనుండి దేశంలో అవినీతితో నింపి మళ్ళీ ఓటు వెయ్యమని అడుగుతున్నారు.ఇక్కడ గెలిచినా వ్యక్తి కూడా ఐదు సంవత్సరాలనుండి ఇక్కడ ప్రజలకు చేసింది ఏమి లేదు కాబట్టి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నాము.నిన్న కరీంనగర్ వచ్చిన కేటీఆర్ ఓటమి భయంతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు.మీ అహంకారం తోనే ప్రజలు మిమ్మల్ని గద్దెను దింపారు ఐనా ఇంకా బుద్ధి రాలేదు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు నీకంటే ముందు నుండే రాజకీయాల్లో ఉన్నారు ఆది తెలుసుకో కేటీఆర్ అని అన్నారు.2004 లో చొప్పదండి నియోజకవర్గం నుండి పోటీ చేయమని చెప్పి రాజేందర్ రావు కి బీ ఫారం ఇవ్వకుండా మోసం చేసింది మీ నాన్న కెసిఆర్ బీఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో తప్పుదు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుంది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కరే అని చాలా నియోజకవర్గాల్లో బలహీన వ్యక్తులకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చి బీజేపీ గెలుపు కోసం పని చేస్తుంది. దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.

రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

కరీంనగర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్తో మాత్రమే సాధ్యమని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సోమవారం చిగురుమామిడి మండల కేంద్రంలో కోదండరాం విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, మరియు భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడంతోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. భారతీయ జనతా పార్టీ దేశంలో మతం పేరిట రాజకీయం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని, దీనిని నిలువరించాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన వెంట స్వరాజ్ ఇండియా పార్టీ జాతీయ అధ్యక్షులు యోగేంద్ర యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, టీజేఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి మోర గణేష్, టీజేఎస్ నాయకులు నీలవేణి రమేష్, ములుగు సతీష్, కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ నాయకులు కవ్వంపెల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్ తదితరులు ఉన్నారు.

గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం

కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు

కరీంనగర్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
ఈరోజు కొత్తపెల్లి మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో పార్లమెంట్ఎన్నికల నేపథ్యంలో భాగంగా గడప, గడపకు బిఆర్ఎస్ ను తీసుకొని పోలవాలని, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో తన కార్యకర్తలతో కలసి,కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా, ఇంటిటటా తిరిగి అతన్ని ఎంపీగా గెలిపించాలని కోరుతూ, ఏడో వార్డ్, కుటుంబ సభ్యులను ఓట్లు అభ్యర్థించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హమాలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారంటీలు ఒక్కటి కూడ అమలు కాలేదని ఓటర్లకు వివరించారు. బిజెపి పార్టీ కులం పేరు, మతం పేరుతో ప్రజలను రెచ్చగొతుందని విమర్శించారు. అందుకని కేసిఆర్ హాయం లో చేసిన అభివృద్ధి ని చూసి, స్మార్ట్ సిటీ ప్రదాత వినోద్ కుమార్ ను గెలిపిచాలని కోరారు.

బీజేపీ మోడీ ప్రభుత్వ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు...

జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)
కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా కొనసాగుతుందని, పదేళ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో అనేక ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని, సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులను బిజెపి శ్రేణులు నేరుగా కలిసి, మోడీ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో మద్దతుగా అండగా నిలిచేలా తగిన కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రోజున ఇల్లందకుంట మండలంలో లాభార్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.. . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందిన పలువురుని కలుసుకొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా 2014 నుండి బిజెపి మోదీ ప్రభుత్వం భారతదేశము అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ప్రధానంగా పేదలు, యువత, రైతులు, మహిళలు అభివృద్ధి చెందే విధంగా బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ , వికసిత్ భారత్ లక్ష్యంగా విశ్వ గురువుగా దేశాన్ని మార్చడానికి మోడీ ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్ల భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్లకు పైగా పేదలకు పక్కా ఇల్లు, జల్జీవన్ మిషన్ కింద 14 కోట్ల పైగా ఇల్లులకు నల్ల నీరు, 100% ఇల్లులకు విద్యుత్ సరఫరా , ప్రధానమంత్రి స్వనిది యువజన స్వనిది యోజన కింద 53 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణ వితరణ , 50 కోట్ల కంటే ఎక్కువ జన్ ధన్ ఖాతాలను తెరవడంతో బ్యాంకింగ్ వ్యవస్థకు పేదలను అనుసంధానం చేయడం, ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి ద్వారా 11.8 కోట్లకు పైగా రైతులకు 2.8 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయం, 10 కోట్లకు పైగా ఉచిత ఎల్పిజి కనెక్షన్లు, 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ కింద 55 కోట్ల లబ్ధిదారులకు రూపాయలు ఐదు లక్షల ఆరోగ్య రక్షణ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు బిజెపి అంత్యోదయ మూల సూత్రంతో నే అమల్లోకి వచ్చాయన్నారు. మోడీ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజలందరికీ గ్యారంటీ పథకాలుగా మారాయన్నారు. అందుకోసమే మోదీ గ్యారంటీ తో ప్రజల వద్దకు వెళ్లడం జరుగుతుందని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి బిజెపి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులంతా అండగా , మద్దతుగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, ఉప్పుల శ్రీనివాస్, అంతం ఎల్లారెడ్డి, షఫీ, గుత్తికొండ రాంబాబు, జంగం సమ్మయ్య, మహేందర్, మద్దూరి మల్లేష్, రాజ్ కుమార్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ లోపం

బీట్‌రూట్, దానిమ్మ, పండ్లలో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల రక్తం పెరుగుతుంది. ఈ ఫ్రూట్స్‌ని తీసుకుంటే ఐరన్, హిమోగ్లోబిన్‌ని పెంచుతుంది.

బీట్‌రూట్, దానిమ్మ...
బీట్‌రూట్, దానిమ్మలో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల బీట్‌రూట్‌లో 0.8 గ్రాముల ఐరన్, 100 గ్రాముల దానిమ్మలో 0.3 మిల్లీగ్రాముల ఐరన్ మాత్రమే ఉంటుంది. బీట్‌రూట్‌లో ఫైటోసైనిన్ అనే పదార్థం ఉంటుంది. దానిమ్మలో ఆంథోసైనిన్ కారణంగా ఎర్రగా ఉంటుంది. అయితే, బాడీలో ఐరన్ లోపం తగ్గుతుంది.

బచ్చలికూర...
బచ్చలికూరలో విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషకాలు ఉంటాయి. ఇవి రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచుతుంది.

రెడ్ మీట్...
ఐరన్ లోపాన్ని తగ్గించేందుకు రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచేందుకు రెడ్ మీట్ అవసరం. రెడ్‌మీట్‌లో ప్రోటీన్లు, ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

పప్పులు...
ఆకుకూరలు, పప్పుధాన్యాల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ పెంచుతుంది. కాబట్టి, పప్పులు తీసుకోవడం మంచిది. కాబట్టి, వారంలో రెండు రోజులైనా హ్యాపీగా వీటిని తీసుకోండి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

జింక్ లోపం ఉన్నవారు

ఈ ఫుడ్స్ తినడం మంచిది

ఖనిజాల్లో ఒకటైన జింక్ మన శరీరానికి అవసరం. ఇమ్యూనిటీ, జీవక్రియ, హార్మోన్ నియంత్రణ, కణజాల పెరుగుదలలో జింక్ కీ రోల్ పోషిస్తుంది. మీ డైట్‌లో జింక్ రిచ్ ఫుడ్స్‌ని చేర్చుకోవడం వల్ల రోజువారీ అవసరమైన పోషకాలు అందుతాయి. జింక్ ఎక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవడం మంచిది.

గుమ్మడి గింజలు...
గుమ్మడిగింజల్లో జింక్ ఎక్కువగా ఉంటుంది. ఇది పోషకాల పవర్‌హౌస్ అని చెప్పొచ్చు. వీటిని మనం సలాడ్, స్మూతీస్, పెరుగులో కలిపి తీసుకోవచ్చు. దీని వల్ల జింక్ పుష్కలంగా అందుతుంది.

రెడ్ మీట్...
రెడ్‌మీట్‌లో జింక్ అధికంగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్‌తో పాటు జింక్ కూడా ఉంటుంది. రెడ్‌మీట్‌లో కొవ్వు ఎక్కువగా ఉండడం వల్ల తక్కువగా తీసుకోవడం మంచిది. దీనిని చిన్న ముక్కలుగా తీసుకోవాలి.

పల్లీలు...
పల్లీలలో ఫైబర్, ప్రోటీన్స్ ఎక్కువగా ఉండడమే కాకుండా జింక్ కూడా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వీటిని పల్లీపట్టీల్లా చేసి తీసుకోవచ్చు.

నట్స్...
జీడిపప్పు, బాదం వంటివి తీసుకోవడం వల్ల జింక్ అందుతుంది. వీటిని స్నాక్‌గా తింటే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇతర పోషకాలు కూడా అందుతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం మంచిది.

పాల ఉత్పత్తులు...
పాల ఉత్పత్తుల్లో కూడా జింక్ ఎక్కువగా ఉంటుంది. చీజ్, పెరుగులో కాల్షియ ఎక్కువగా ఉండడమే కాకుండా జింక్ కూడా అధికంగానే ఉంటుంది. లో ఫ్యాట్ మిల్క్‌ని వాడితతే బాడీకి అవసరమైన జింక్ అందుతుంది. ఆరోగ్యానికి కూడా మంచిది.

గమనిక:..
ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

అయస్కి

పంటినొప్పికి.. ఇంటి చిట్కాలు



పంటినొప్పి.. భరించలేని సమస్య. దాని ప్రభావం ముఖం, తలమీద కూడా ఉంటుంది. కారణం ఏదైనా పంటినొప్పికి మనవాళ్లు ఇంటిచిట్కాలకే ప్రాధాన్యం ఇస్తారు. అలాంటి ప్రభావవంతమైన చిట్కాలు ఓ ఐదు ఉన్నాయి. అయితే, ఇవి వైద్యుడి చికిత్సకు ప్రత్యామ్నాయాలు మాత్రం కాదు. చిట్కాలు ప్రయోగించినా పంటినొప్పి తగ్గలేదంటే వైద్యుణ్ని సంప్రదించడం మానుకోవద్దు.

ఉప్పునీళ్లు... ఉప్పులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఉప్పునీళ్లను పుక్కిలించినప్పుడు నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించిపోతుంది. నొప్పి, మంట కూడా తగ్గిపోతుంది. దీనికోసం ఓ గ్లాసు గోరువెచ్చటి నీళ్లలో టీస్పూన్ ఉప్పు కలుపుకోవాలి. ఈ ద్రావణాన్ని ఓ ముప్పై సెకండ్లపాటు పుక్కిలించి ఉమ్మేయాలి. ఇలా రోజులో కొన్నిసార్లు చేస్తూ ఉండాలి. ముఖ్యంగా తిన్న తర్వాత, పడుకునే ముందు పుక్కిలించడం మర్చిపోవద్దు.

లవంగం నూనె... పంటినొప్పి ఉపశమనానికి వందల ఏండ్లుగా లవంగం నూనెను ఉపయోగిస్తున్నారు. ఇందులో కూడా ఎనల్జీసిక్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువే. లవంగం నూనెలో ఉండే యూజెనాల్ అనే మూలకం పంటినొప్పి నుంచి తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది. పత్తి ఉండను తీసుకుని దాన్ని కొన్నిచుక్కల లవంగం నూనెతో తడపాలి. తర్వాత నొప్పిగా ఉన్న దంతాలు, చిగుళ్ల దగ్గర మర్దన చేయాలి. రోజులో పలుమార్లు ఇలా చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

మంచుముక్కలు.. ఓ పల్చటి వస్త్రంలో మంచుముక్కలు తీసుకోవాలి. దీంతో నొప్పి ఉన్న దగ్గర్లో బుగ్గపై రుద్దుకోవాలి. ఇలా ఓ పది పదిహేను నిమిషాలపాటు చేస్తే నొప్పి ఉన్నచోట మొద్దుబారినట్టుగా ఉంటుంది. పంటినొప్పిని తప్పించుకోవడానికి ఈ ప్రక్రియను కొన్నిగంటలకోసారి చేస్తూ ఉండాలి.

పెప్పర్‌మింట్ టీ... దీనిలో పుదీనా ఉంటుంది. దీనికి నోటిని చల్లగా చేస్తూ తిమ్మిరి కలగజేసే గుణాలు ఉంటాయి. పెప్పర్‌మింట్ టీని నోట్లోకి తీసుకోవడం ద్వారా పంటినొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. చల్లటి పెప్పర్‌మింట్ టీని నోట్లో ఓ ముప్పై సెకండ్లపాటు పుక్కిలించి ఉమ్మేయడం మంచిది. పెప్పర్‌మింట్ టీ బ్యాగ్‌ను నొప్పి ఉన్నచోట ఉంచినా ఇదే ఫలితం ఉంటుంది. ఇలా వీలైనన్ని సార్లు చేయాలి.

వెల్లుల్లి... వెల్లుల్లిలో యాంటీమైక్రోబియల్, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనిలో ఉండే అలిసిన్ చెడు బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఓ వెల్లుల్లి రేకును మెదుపుకోవాలి. దీన్ని నేరుగా చిగుళ్లు, పంటిపై ఉంచాలి. వెల్లుల్లి రేకును, పేస్టును చప్పరించినా మంచి ఫలితాలే ఉంటాయి.

మార్కెట్

మే 3 నుంచి ఫ్లిప్‌కార్ట్
బిగ్ సేవింగ్ డేస్ సేల్ షురూ

ప్రీమియం ఫోన్లపై హాట్ డీల్స్

ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ గ్రేట్ సమ్మర్ డే సేల్‌ను లాంఛ్ చేసిన కొద్దిరోజుల అనంతరం బిగ్ సేవింగ్ డేస్ సేల్‌ను ఫ్లిప్‌కార్ట్ ప్రకటించింది. మే 3 నుంచి ప్రారంభం కానున్న ఈ సేల్‌కు సంబంధించి కొన్ని డీల్స్‌ను కూడా ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. మే 3 నుంచి మే 9 వరకూ ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్ కొనసాగుతుంది. ఇక అమెజాన్ సేల్ మే 2 నుంచి ప్రారంభం కానుండటం విశేషం. ఇక ఫ్లిప్‌కార్ట్ సేల్ లిస్టింగ్ ప్రకారం మోటొరొలా ఎడ్జ్ 50 ప్రొ సేల్‌లో రూ. 27999 వద్ద డిస్కౌంట్ ధరకు లిస్ట్ కానుంది. మోటొ ఎడ్జ్ 40 నియో రూ. 19,999కే అందుబాటులో ఉండనుండగా మోటో జీ64 రూ. 12,999 మోటో జీ34 రూ. 9999కి సేల్‌లో అందుబాటులో ఉండనున్నాయి. పోకో ఎం6 రూ.7999కే ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో లభించనుంది. పోకో ఎక్స్6ప్రొ, పోకో ఎం6 ప్రొ, వివో టీ3 వంటి పలు హాట్ డివైజ్‌లు సేల్‌లో ఆకర్షణీయ ధరల్లో అందుబాటులో ఉండనున్నాయి. పోకో ఎక్స్6, ఐఫోన్ 12 సేల్‌లో వరుసగా రూ. 17,999. రూ.39,499కి లభించనున్నాయి. ఇక పిక్సెల్ 7ఏ పలు ఆఫర్లతో రూ. 31,999కి, పిక్సెల్ 8 రూ. 49,999కే ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్‌లో అందుబాటులో ఉంటాయి. ఇక సేల్ ఈవెంట్‌కు ముందు నథింగ్ ఫోన్ 2ఏ, పోకో ఎక్స్6 ప్రొ, ఐఫోన్ 14 ప్లస్, శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ, వివో టీ2 ప్రొ వంటి ప్రముఖ డివైజ్‌లపై మెగా ప్రైస్ డ్రాప్ ఆఫర్ చేయనున్నట్టు ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది.

సెన్సెక్స్ 941 పాయింట్లు జంప్

భారీ లాభాల్లో ముగిసిన మార్కెట్లు..

వారంలో తొలిరోజైన సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో దేశీయ మార్కెట్లు సైతం రాణించాయి. మార్చి త్రైమాసిక ఫలితాల అనంతరం బ్యాకింగ్, ఫైనాన్షియల్ స్టాక్‌లో బలమైన కొనుగోళ్లు జరిగాయి. గ్లోబల్ మార్కెట్ల సంకేతాలు సైతం సెంటిమెంట్‌ను బలపరిచాయి. ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం, యూఎస్ ఉద్యోగాల డేటాపై పెట్టుబడిదారులు తమ దృష్టిని మళ్లించడంతో ప్రధాన యూరోపియన్ మార్కెట్లు, యూఎస్ స్టాక్ ఫ్యూచర్లు పెరిగాయి. సమీప భవిష్యత్తులో రేట్ల తగ్గింపు ఉండకపోవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో బ్యాంకింగ్ స్టాక్స్ సూచీలు ఎగబాకాయి. ఇదిలా ఉండగా.. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,982.75 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారం భమైంది. ఇంట్రాడేలో 73,922.34 పాయింట్ల కనిష్ఠా నికి చేరిన సెన్సెక్స్.. 74,721.15 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 941.12 పాయింట్ల లాభంతో 74,671.28 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 223.45 పాయింట్ల లాభంతో 22,643.40 వద్ద స్థిరపడింది. దాదాపు 1,777 షేర్లు పురోగమించగా.. 1578 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎస్‌బీఐ, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్ టాప్ గెయినర్లు నిలిచాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అపోలో హాస్పిటల్స్, బజాజ్ ఆటో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎల్‌టీఐఎండ్‌ట్రీ నష్టపోయాయి. రియాల్టీ మినహా మిగిలిన అన్ని రంగాల సూచీలు హెల్త్‌కేర్, మెటల్, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్ 0.4-2 శాతం వృద్ధితో గ్రీన్‌లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీ బ్యాంక్ తాజా రికార్డు గరిష్ఠ స్థాయిలో 49,473.60కి ఎగిసింది. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ సెషన్‌లో 7,589.80 వద్ద తాజా రికార్డు స్థాయికి చేరింది.

కొత్త ఫోన్ కొనే ప్లాన్‌లో ఉన్నారా.?

ప్రముఖ ఈ కామర్స్ సైట్స్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ కొత్త సేల్‌తో వినియోగదారులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నాయి. అటు అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్స్ పేరుతో మే 2 నుంచి ప్రారంభిస్తోంది. కాగా ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్ పేరుతో సేల్‌ను నిర్వహిస్తున్నారు. మే 3వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఈ సేల్‌లో స్మార్ట్ ఫోన్స్‌పై భారీ డిస్కౌంట్స్‌ను అందిస్తున్నాయి. ఇంతకీ ఈ సేల్‌లో ఏయే ఫోన్స్‌పై ఎలాంటి డిస్కౌంట్స్ లభిస్తున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. మే 9వ తేదీ వరకు కొనసాగనున్న ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో భాగంగా పలు కంపెనీలకు చెందిన స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లెట్లు, ల్యాప్‌టాప్స్‌తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్స్‌ను అందిస్తున్నాయి. సేల్‌లో భాగంగా శాంసంగ్ గెలాక్సీ ఎస్ 23 సిరీస్ ఫోన్లపై, ఐపాడ్‌లపై , శాంసంగ్ ట్యాబ్‌లెట్లపై డిస్కౌంట్స్‌ను అందిస్తున్నారు. యాపిల్ ఐపాడ్ 10 జెన్ ట్యాబ్‌ను తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. ఈ ట్యాబ్ అసలు ధర రూ. 36,900గా ఉండగా బ్యాంకు ఆఫర్లు, ఫ్లిప్‌కార్ట్ ఆఫర్‌తో కలుపుకుంటే రూ. 30వేల లోపే సొంతం చేసుకోవచ్చు. ఇక సామ్‌సంగ్ గ్యాలక్సీ ట్యాబ్ ఎస్9తో పాటు వన్‌ప్లస్ ట్యాబ్‌పై కూడా భారీ డిస్కౌంట్స్ లభిస్తున్నాయి. ఇందులో భాగంగా రూ. 30వేల లోపే ఈ ట్యాబ్‌ను సొంతం చేసుకోవచ్చు. గెలాక్సీ ట్యాబ్ ఏ9 ప్లస్ రూ. 20 వేల కంటే తక్కువకే లభిస్తుంది. సామ్‌సంగ్ ఎస్23 స్మార్ట్ ఫోన్‌పై కూడా భారీ ఆఫర్ అందిస్తున్నారు. ఈ ఫోన్‌పై అన్ని రకాల ఆఫర్లను కలుపుకుంటే రూ. 45 వేల కంటే తక్కువకే లభించనుంది. గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఈ కూడా 40 వేల కంటే తక్కువకు లభిస్తుంది. ఇక మోటో ఎడ్స్ 50 ప్రో స్మార్ట్ ఫోన్‌ను డిస్కౌంట్‌లో భాగంగా రూ. 28,000 కంటే తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. అలాగే మోటోరోలా ఎస్ 40 నియో రూ. 20 వేల కంటే తక్కువకే లభిస్తుంది.

మీ కారు కలను నిజం చేసుకోండి

ప్రస్తుతం కారు కామన్‌గా మారిపోయింది. ఒకప్పుడు కేవలం ఉన్నత వర్గాలకు చెందిన వారే కారు ను ఉపయోగించే వారు. కానీ ప్రస్తుతం మిడిల్ క్లాస్ వారు కూడా కార్లలో తిరిగే రోజులు వచ్చే శాయ్. మరీ ముఖ్యంగా కరోనా తర్వాత సెకండ్ హ్యాండ్ కార్లకు డిమాండ్ భారీగా పెరిగిపోయింది. స్వంతంగా ఒక కారు ఉండాలనే ఆలోచన చాలా మందిలో పెరుగుతోంది. అయితే ధరకు భయపడి చాలా మంది ఈ ఆలోచనను విరమించుకుంటారు. ఇక మరికొందరు సెకండ్ హ్యాండ్ కార్లవైపు చూస్తుంటారు. అయితే సెకండ్ హ్యాండ్ కార్లు కొత్త కారు ఇచ్చినట్లు సర్వీస్ ఇవ్వవని తెలిసిందే. మరి తక్కువ ధరలో మధ్య తరగతి కుటుంబాలు కూడా కారును సొంతం చేసుకునే అవకాశం ఉంటే ఎలా ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్లో అలాంటి ఓ కారు హల్చల్ చేస్తోంది. ఇంతకీ ఆ కారు ఏంటి.? ధర ఎంత.? లాంటి పూర్తి వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసు కుందాం.. భారతదేశంలో అత్యంత ఆదరణ పొందిన ఆటోమొబైల్ సంస్థల్లో ఒకటైన మారుతి సుజుకీ ఆల్టో కే10 పేరుతో మార్కెట్లోకి కొత్త కారును తీసుకొచ్చింది. మధ్య తరగతి కుటుంబాల సొంత కారు కలను నిజం చేసింది. నెలకు కేవలం రూ. 5 వేల ఈఎమ్ఐ చెల్లించి ఈ కారును సొంతం చేసుకునే అవకాశం కల్పించింది. ఆల్టో కే10 కార్ బేస్ మోడల్ ఆన్ రోడ ప్రారంభ ధర రూ. 4.50 లక్షలుగా ఉంది. ఈ కారును రూ. 1,35,000 డౌన్‌పేమెంట్ చెల్లించి నెలకు రూ. 5 వేల ఈఎంఐ చెల్లిస్తూ పోతే సరిపోతుంది. బడ్జెట్ తక్కువ అని ఫీచర్ల విషయంలో రాజీ పడాల్సిన పనిలేదు. ఇందులో మంచి ఫీచర్లను అందించింది కంపెనీ. ఈ కారులో ఐదుగురు సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చు. లీటర్‌కు 24 కిలోమీటర్ల మైలేజ్ ఇవ్వడం ఈ కారు ప్రత్యేకతగా చెప్పొచ్చు. ఇక సీఎన్ జీ వెర్షన్‌లో అయితే 33 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. ఇక ఫీచర్ల విషయానికొస్తే ఇందులో.. 1.0 లీటర్ 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌ను ఇచ్చారు. 66 బీహెచ్ పీ పవర్‌తో పాటు 89 ఎన్ ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 5 స్పీడ్ మాన్యువల్, 5 స్పీడ్ ఆటోమేటిక్ గేర్ బాక్స్‌తో ఈ కారును తీసుకొచ్చారు. మొత్తం 4 వేరియంట్స్‌లో ఈ కారును లాంచ్ చేశారు. గతేడాది మార్కెట్లోకి వచ్చిన ఈ కారు అమ్మకాల్లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.

రూపాయి పెట్టుబడి లేకుండా.. లక్షలు సంపాదించే అవకాశం

ఒక చిన్న ఆలోచన జీవితాన్ని మార్చేస్తుంది. ఇది ఒక ప్రకటనే కావొచ్చు. కానీ నిజంగా ఒక మంచి ఆలోచన జీవితాన్ని నిజంగానే మార్చేస్తుంది. ముఖ్యంగా వ్యాపారంలో రాణించాలనుకునే వారికి కేవలం డబ్బు మాత్రమే కాకుండా. మంచి ఆలోచనలు కూడా పెట్టుబడిగా మారుతుంటాయి. అందుకే మంచి ఆలోచనతో కోట్లు సంపాదించిన వారు చాలా మంది ఉంటారు. ఏదైనా వ్యాపారం చేయాలనుకునే వారు ముందుగా ఆలోచించేది పెట్టుబడి కోసమే. పెట్టుబడికి డబ్బులు ఎక్కడి నుంచి తేవాలి.? నష్టం వస్తే ఎలా అనే ఆలోచనతోనే ఉంటారు. అయితే మనకు కాస్త ఆలోచన, మంచి నాలెడ్జ్ ఉండాలే కానీ ఎలాంటి పెట్టుబడి లేకుండానే వ్యాపారాన్ని ప్రారంభించొచ్చు. ఇలాంటి ఓ మంచి బిజినెస్ ఐడియా గురించి ఈరోజు తెలుసుకుందాం. ఆ బిజినెస్ మరెదో కాదు వెడ్డింగ్ ప్లానర్స్. ప్రస్తుతం పెళ్లి అనేది ఒక ఈవెంట్‌లాగా మారిపోయింది. అన్ని రకాల సేవల కోసం ఇత రులపై ఆధారపడే రోజులు వచ్చేశాయ్. కాబట్టి మార్కెట్‌లో ఉన్న ఈ అవసరాన్ని గుర్తించి వ్యాపారం ప్రారంభించే లక్షల్లో డబ్బులు ఆర్జించవచ్చు. నిజానికి వెడ్డింగ్ ప్లానర్ బిజినెస్ ప్రారంభించాలంటే డబ్బులు ఉండాలి కానీ. మీరు కేవలం ఒక కన్సల్టెన్సీల మారి వ్యాపారాన్ని ప్రారంభిస్తే అసలు పెట్టు బడి అవసరమే ఉండదు. ఇందుకోసం ముందుగా మీరు పెళ్లికి అసవరమైన అన్ని సేవలు అందించే వారితో ఒప్పందం చేసుకోవాలి. ఉదాహరణకు ఫొటోగ్రాఫర్, వంటకాలు, డెకరేషన్ ఇలా విభాగాల వారితో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలి. అన్ని సేవలను ఏకతాటిపైకి తీసుకొచ్చి వివాహాన్ని జరిపించాలి. ఇలా మీకు పెళ్లి చేసుకునే వారి తరఫున అలాగే ఆయా సేవలు అందిస్తున్న వారి తరఫున కమిషన్ పొందొచ్చు. అయితే ముందుగా మీ ఐడియాను ప్రమోట్ చేసుకోవడం ముఖ్యం. ఇందుకోసం సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలి.

మాదిగల మద్దతు గడ్డం వంశీకృష్ణ కే

మంథని ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):
పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మాదిగల మద్దతు గడ్డం వంశీకృష్ణ కే ఉంటుందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, నియోజకవర్గ ముఖ్య నాయకులు తోకల మల్లేష్ మాదిగ తెలిపారు.సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు పిలుపుమేరకు మాదిగ కులస్తులు అందరము గడ్డం వంశీకృష్ణ కు మద్దతు ఇస్తున్నామని వారు పేర్కొన్నారు. ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలిస్తే నియోజకవర్గానికి ఒక అంబేద్కర్ భవనం నిర్మాణం చేస్తారని, లేదర్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు 1000 మందికి ఉపాధి కల్పిస్తారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ కండె కుమారస్వామి మాదిగ, నియోజకవర్గ ముఖ్య నాయకుడు మంథని కర్ణ కృష్ణ, నాయకులు కాసిపేట సాంబయ్య, రోడ్డ లింగయ్య, గాడెపు బానేష్, రోడ్డ రాజేశ్వరరావు, జాడి జంపన్న, రేగుంట లింగయ్య, కాసిపేట ప్రశాంత్, గాడెపు మనోజ్ లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రేమ్ చందర్రావు రాజీనామా

- మాజీ ఎమ్మెల్యే దాసరి ఒంటెద్దు పోకడలతో మనోవేదన
- త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం...?

సుల్తానాబాద్, ఏప్రిల్ 29(నినాదం న్యూస్):
సుల్తానాబాద్ మండలం బీ ఆర్ఎస్ పార్టీ గట్టి షాక్ తగిలింది.గత పది సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందించిన సీనియర్ నేత పురం ప్రేమ్ చందర్ రావు పార్టీకి గుడ్ బై చెప్పారు.మాజీ ఎ మ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీరు నచ్చకనే పా ర్టీ వీడుతున్నటు ఆరోపణలు చేశారు.పార్టీలో కా ర్యకర్తలను పట్టించుకోని దాసరి గత పది సంవ త్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి కూడా అన్ని తానై వ్యవహరిస్తున్న తీరు నాయకులను కార్యకర్తల ను ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. ఏ నాయకుడైనా కార్యకర్తలకు అండగా ఉంటూ పా ర్టీని బలోపేతం చేస్తారు.మాజీ ఎమ్మెల్యే దాసరి మాత్రం సొంత కార్యకర్తలును సైతం పట్టించు కో క కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీశారని ప్రేమ్ చందర్రావు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి నా యకుడిని నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదని ఆరోపించారు.నటనకు ఎక్కువ ప్రా ధాన్యత నిచ్చే నాయకులతో పార్టీ ప్రతిష్ట దిగజా రడమే కాకుండా కార్యకర్తలు దిక్కులేని వార య్యారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కార్యకర్తల ను నాయకులను గుర్తించే నాయకునికి భవిష్య త్తు ఉంటుందని పేర్కొన్నారు.కాగా పురం ప్రేమ్ చందర్ రావు మంత్రి శ్రీధర్ బాబు తో మంచి సం బంధాలు కలిగి ఉన్నారన్న పేరు ఉండడంతో కాంగ్రెస్ పార్టీ లో చేరుతారు అన్న ఊహా గానా లు వినపడుతున్నాయి.

అభివృద్ధి పనులు కొనసాగాలంటే మళ్ళీ బీజేపీ ప్రభుత్వం రావాలి

- బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్

మంథని ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):
మంథని మండలం గుంజపడుగు గ్రామం లో ఉపాధి హామీ కూలీలను అభివృద్ధి పనులు కొనసాగాలంటే మళ్ళీ బిజెపి ప్రభుత్వం రావాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారాలంటే, సమూచిత స్థానం దక్కలంటే బీజేపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలి అని పేద కుటుంబ నుండి వచ్చిన నన్ను గెలిపించండి అని అన్నారు .ధనవంతుల, కుటుంబ రాజకీయ లు చరమగితం పాడాలనీ, బీజేపీ అధికారం లోకి రాకుండా కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం మనదే అని అన్నారు. పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తో కలసి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు...అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ....ఉపాధి హామీ, రోడ్ లు గ్రామ పంచాయతీ భవనాలు, మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, పల్లె పకృతి వనాలు, అన్ని కేంద్ర ప్రభుత్వ నిదులే అని, గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే మోడీ ప్రభుత్వం మళ్ళీ రావాలి, రాష్ట్ర ప్రభుత్వం జుట హామీలతో అధికారం లోకి వచ్చిందనీ, 100 రోజులు దాటినా ఇచ్చిన హామీలు పూర్తి స్థాయి లో అమలు చేయలేదనీ, దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ కి ఓటు వేసి బీజేపీ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ స్సి మోర్చా రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బండి దేవేందర్, మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ,జిల్లా సీనియర్ నాయకులు చిదురాళ్ల మధుకర్ రెడ్డి, నరమల్ల కృష్ణ, మండల నాయకులు రేపాక శంకర్, ఎల్కా సదానందం, బొసెల్లి మౌనిక, విష్ణువర్ధన్, తిరుపతి ,సదానందం, కొమురయ్య ,శంకర్, మల్లేశ్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గోమాసే శ్రీనివాస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని అభ్యర్థన
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్

మంథని ఏప్రిల్ 29(నినాదం న్యూస్):
భారత దేశ ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కలలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సాకారం చేకూరుస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండపాక సత్య ప్రకాష్ తెలిపారు. ఆదివారం మంథని పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా అవినీతి రహిత పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో పూర్తి విశ్వాసం నెలకొందని ఆయన గుర్తు చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే భారతదేశ విశ్వగురు స్థానానికి చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడిగా బిజెపి బలపరుస్తున్న గోమాస శ్రీనివాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం భారత దేశ పురోభివృద్ధికి నరేంద్ర మోడీ నాయకత్వం ఎంతో అవసరమని ఆయన ఓటర్లకు వివరించారు. మండుటెండలో సైతం ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులను ప్రజలు ఆదరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, బూత్ కమిటీ అధ్యక్షుడు సామర్ల అశోక్, పార్టీ సీనియర్ నాయకులు బొంకూరి లక్ష్మణ్, మల్లేష్, పార్వతి, విష్ణు, శ్రీకాంత్ తో పాటు మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

నిరుద్యోగులకి ఉద్యోగ కల్పన కాంగ్రెస్‌తోనే సాధ్యం

గోదావరిఖని ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):
గోదావరిఖని సోమవారం 11,12,13,33 డివిజన్ మీటింగ్ లో డివిజన్ అధ్యక్షుల, కార్పొరేటర్ల ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందో ఈ పార్లమెంటు ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అయిన రైతులందరికీ కనీస మద్దతు ధర , ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా లక్ష రూపాయలు, రూ. 25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్య సాయం అందేలా హెల్త్ స్కీం, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యగాల కల్పన అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలతో మరియు నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మరియు పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి కోరారు. మళ్ళీ తిరిగి సంతోష వంతమైన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మరియు వారి నాయకులు ఇసుక, మట్టి మాఫియా చేసి ప్రజా సంపదను, రైతులను తాలు పేరిట అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. బి.ఆర్.ఎస్ మరియు బిజెపి పార్టీల వారికి ప్రజలందరూ మే 13వ తేదిన ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌ని గెలిపించి మన సత్తా చాటాలి

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):
ఎన్టిపిసి పట్టణ పరిధిలో దుకాణాల సముదాయాలకు సంబంధించి యజమానులను కలిసి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రచారాన్ని చేయడం జరిగింది. స్థానికున్నిగా ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని మీలో ఒక కుటుంబ సభ్యునిగా సేవలందించాను ప్రతి దుకాణపు యాజమానికి కలుస్తూ పలకరిస్తూ అందరినీ కలిశారు. టీవీ గార్డెన్ లో జరిగిన సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలతో దొంగ ప్రచారాలు చేస్తూ కేసీఆర్ ని బీ ఆర్ఎస్ పార్టీని ఓడించారు. పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించి మన సత్తా చాటాలి ప్రజలకు ఆమోదయోగ్యంగా పరిపాలన పదేళ్లపాటు చేశాను దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకున్నటువంటి చారిత్రాత్మక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాము ప్రతి ఒక్క లబ్ధిదారుని కలవండి కాంగ్రెస్ చేసే దుష్ప్రచారాలను తిప్పి కొట్టండి ఉద్యమ కాలంలో ఏ విధంగా అయితే కష్టపడి పనిచేసాము ఎన్నికల్లో అదే విధంగా కష్టపడి పని చేయండి తప్పకుండా ప్రజలు మనల్ని ఆదరిస్తారు ప్రజలకు జవాబుదారులుగా పని చేస్తాం. మూడో తారీకు కేసీఆర్ గారు రోడ్ షోకు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామంలో పట్టణంలోని డివిజన్లో ప్రజలను పెద్ద మొత్తంలో తరలించి తరలింపు రోడ్డు షో విజయవంతం చేయండి. కార్యక్రమంలో కోరుకుంటూ చందర్ పీటి స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, రమణారెడ్డి, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, కార్పొరేట్ కల్వచర్ల కృష్ణవేణి, కార్పోరేటర్ బాదే అంజలి, కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బుర్ర శంకర్ గౌడ్, రెడ్డి శంకర్, గౌడ్ జక్కుల తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, . అచ్చ వేణు.లు పాల్గొన్నారు.

మేడే జయప్రదం చేయండి : కుమారస్వామి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి

సుల్తానాబాద్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):
138వ మేడే ను జయప్రదం చేయాలని సీఐటీ యూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి కార్మికులకు పిలుపు నిచ్చారు.ఈ మేరకు మండ ల కేంద్రంలో సీఐటీయూ అనుబంధ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం సీ ఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అం జయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భం గా వారు మాట్లాడుతూ అమరులైన కార్మికుల స్ఫూర్తితో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే జరు పుకుంటుందని అన్నారు. 8 గంటల పని దినం కోసం మహత్తర పోరాటం జరిగి హక్కును సాధి స్తే బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పెట్టుబడి దారులకు ఊడిగంచే స్తున్నారని ధ్వజమెత్తారు. అలాగే కార్మికులు పో రాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడి దారులకు కారు చౌకగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అమ్ముతుందని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలు,పరిశ్రమలు అమ్మడంతో కార్మికుల కు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అన్నా రు.కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పోరాడు తుంటే రోజుకు కేవలం 178 రూపాయలు ఉంటే సరిపోతుందని చట్టం చేయడం సిగ్గుచేటని అ న్నారు.మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మోడీ ప్రభుత్వంను ఓడిస్తేనే కార్మికు లకు మనుగడ ఉంటుందని అన్నారు. ఈ మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులను తాకట్టు పెడు తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన బా ధ్యత కార్మిక వర్గంపై ఉందని అన్నారు.మేడే సం దర్భంగా పట్టణంలోని ప్రధాన అడ్డాల్లో జెండాలు ఎగుర వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఉపేందర్,చిరం జీవి,సంపత్, లారీ డ్రైవర్ అసోసియేషన్ అధ్య క్షులు తిరుపతి,సంపత్,మాతంగి శంకర్,శీను, గణేష్,సుమన్,ప్రశాంత్,కొమురయ్య,మునీర్ త దితరులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే మజ్జిగ పంపిణీ, చలివేంద్రం

- తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్

సుల్తానాబాద్, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):
వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే మజ్జిగ పం పిణీ,చలి వేంద్రం ప్రారంభించామని తాళ్లపల్లి ఆ గయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ప్రయాణికులకు తెలియ జేశారు.ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌ రస్తా వద్ద తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మజ్జిగ పంపిణీ,చలివేంద్రాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేస వి మండు టెండల్లో ప్రజలదహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ,చలివేంద్రం ప్రారంభించడం జరి గిందని,ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. అలాగే విద్య వైద్య క్రీ డా రంగా సేవలకు అందుబాటులో ఉంటామని ,సామాజిక సేవ మార్గమని,ఆపదలో ఉన్న వారి కి ఆర్థిక సహాయం అందజేయడమేలక్ష్యమని పే ర్కొన్నారు.ఈ సందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ని పట్టణ ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేక అభినందనలు తెలుపు తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి ని షాద్ రఫీక్,సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కు మార్,ఎలగందుల మల్లేశం,జూపాక కుమార్ స్వామి,నాంపల్లి,ఆసరి రమేష్,పొన్నాల ఆంజనే యులు తోపాటు ఆటో అసోసియేషన్ సభ్య లు పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్

మంథని ఏప్రిల్ 29 (నినాదం న్యూస్):
రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పై సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు అసత్యపు ఆరోపణలతో ప్రచారాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ అన్నారు. ఈ సందర్భగా సోమవారం విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మంత్రి శ్రీధర్ బాబు అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నా సమయంలో చేసిన కృషి వల్లనే బహుగుళ్ల గుట్టకు రహదారి నిర్మాణం కోసం కేంద్రం ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, అయితే అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక చేతగాని ప్రజాప్రతినిధుల వల్ల నిధులు తిరిగి వెనక్కి పోయాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రి రహదారి నిర్మాణం చేయించారని అన్నారు. అటువంటి మంత్రి శ్రీధర్ బాబు పై బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలకు దిగుతున్నారని మరోసారి ఇలాంటి ప్రచారాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, మాజీ ఎంపీపీ గొర్ల రాజయ్య, మాజీ సర్పంచ్ మెదగొని సతీష్,మాజీ వార్డు సభ్యులు దొంతుల రాకేష్, యూత్ అధ్యక్షులు కలవేన దేవరాజ్, సీనియర్ నాయకులు దుండే రాజేశం, బక్కతట్ల రామ్మూర్తి, బొడ్డు రవీందర్, గొర్ల స్వామి, కీలిశెట్టి తిరుపతి, చిలువేరి లక్ష్మణ్, మడ్డి రవి,దుండే రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని అందించే భక్తితో కూడిన ముక్తి డ్యాన్స్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29(నినాదం న్యూస్):
డాన్స్ కేవలం మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా శరీరాన్ని ఆహ్లా దంగా ఉంచుతుందని, ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని అందించే భక్తితో కూడిన ముక్తి డ్యాన్స్ అని శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు,డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత,నాట్య విభూ షణి డేగ కల్పన ఆంజనేయులు అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా మార్చి 29న అంతర్జాతీయ నృత్య దినోత్స వాన్ని కళాకారులు ఓ పండుగలా జరుపుకుంటారని అన్నారు. 64కళల్లో ఒకటైన డ్యాన్స్?ను గౌరవిస్తు అనేక రకాల నృత్యాలను ప్రదర్శించి వేడుకలు జరుపుకుంటారని అన్నారు.200 దేశాలలో ఈ డాన్స్ డే ను జరుపుకుంటారని,ఇందులో భాగంగా డాన్స్ ప్రాముఖ్యతను తెలియజేయడానికి ప్రదర్శనలు,వర్క్‌షాప్‌లు,ఈవెంట్లు నిర్వహిస్తారని, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఈ కళను ప్రోత్సహించే విధంగా చేయాల ని ఈ రోజును నిర్వహించాలని నిర్ణయించారని ఆమే పేర్కొన్నారు. వివిధ సాంస్కృతిక నృత్యాలను విశ్వవ్యాప్తంగా పరిచయం చేయడంతో పాటు,ఈ కళ రంగాన్ని అభివృద్ధి పరుస్తున్నారని,జాతి,మత అడ్డంకులు లేకుండా అందరికీ ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని అందించే భక్తితో కూడిన ముక్తి సాధన డ్యాన్స్ అని,ఇలాంటి అమూల్యమైన నాట్య కళా సంపదను మంచిర్యాల జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా చిన్నారులకు అందిస్తు ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దుతున్నామని ఆమె తెలిపారు.

పద్మారెడ్డి మరణం కాంగ్రెస్‌కు తీరని లోటు

-బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29(నినాదం న్యూస్):
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తోడే పద్మారెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.సోమవారం మాజీ సిడిఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు తోడే పద్మారెడ్డి అంతిమ యాత్రలో ఎమ్మెల్యే,పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆమే అందించిన సేవలు మరువలేనివని అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో బెల్లంపల్లి నుండి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర రాజకీయాల్లోను ఆమే కీలక పాత్ర పోషించారని,మహిళ నాయకురాలుగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఆమె మరణం తీరనిలోటని ఆమె సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరాం.

పార్లమెంటు ఎన్నికల పోలీసు పరిశీలకుడి సమీక్ష!

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(నినాదం న్యూస్):
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సోమవారం రోజున కొమరం భీమ్ జిల్లాకు పోలీస్ కార్యాలయానికి పార్లమెంట్ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రాకేష్ కుమార్ సక్సేన(ఐ జి) వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ముందు రోజు ఎన్నికల రోజు స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాటులకు సంబంధించి వివరాలను ఎన్నికల పరిశీలకుడికి ఎస్పీ వివరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను ఆయనకు వివరించారు. ప్రజలను ప్రలోభాలకు గురి చేసే డబ్బు మద్యం అక్రమ రవాణా చేయకుండా ముందస్తు చర్యలు తీసుకున్న విషయమై తెలిపారు. అవసరమైన చోట చెక్పోస్టను చేశామని అన్నారు. ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా చర్యలను వివరించారు రౌడీషీటర్స్ బైండోవర్ కౌన్సెలింగ్, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల,సరిహద్దు ప్రాంతాలలో కుంబింగ్,పెట్రోలింగ్ నిర్వహణ గూర్చి ఆయనకు వివరించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసులతో సమన్వయం గ్రామా లలో కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం, కల్పర్ట్ చెకింగ్,వాహన తలిఖీలు గురించి తెలిపారు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ కేంద్ర సాయుధ బలగాలతో కవాతులు నిర్వహించి ప్రజలకు భరోసా నమ్మకం కల్పించామని తెలిపారు. అనంతరం ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్పోస్ట్ రేపల్లె వాడ చెక్పోస్ట్ నో పరిశీల గుడితో కలిసి ఎస్పీ తనిఖీ చేశారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఏప్రిల్ 29(నినాదం న్యూస్): మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి గూడలో ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు బద్రుద్దిన్, డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, సోషల్ మీడియా అధ్యక్షులు బైరీ భాస్కర్ గౌడ్, మహిళ నాయకులు సరోజ, సుజాత, భాను, సార తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వినూత్న కార్యక్రమం

లోక్‌సభ ఎన్నికల వేళ ఓటర్ పార్టిసిపేషన్ డ్రైవ్ కోసం చేతులు కలిపిన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, ఎన్నికల సంఘం

హైదరాబాద్, (నినాదం న్యూస్): మే 13, జరగబోయే లోక్‌సభ ఎన్నికలలో ఓటర్ల భారీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి 20 లక్షల బ్రాండెడ్ రీసైకిల్ పేపర్ వెజిటబుల్ బ్యాగ్‌ల వ్యూహాత్మక పంపిణీని ప్రారం భించిన ఫ్రీడమ్ ఆయిల్స్ మే 13, 2024న జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో, తమ కమ్యూనిటీ ఔట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తయారీదారులైన జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో ఓటరు భాగస్వామ్యాన్ని మరియు పౌర స్పృహను పెంపొందించడానికి ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రజలకు నేరుగా చేరుకోవటం తో పాటుగా ఓటు వేయమని అభ్యర్థించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 700 ఆధునిక రిటైల్ అవుట్‌లెట్‌లలో విహెచ్ఏ యాప్ మరియు ఓటర్ల యాప్‌కు క్యూఆర్ కోడ్‌లతో కూడిన 20 లక్షల బ్రాండెడ్ రీసైకిల్ పేపర్ బ్యాగ్‌లను పంపిణీ చేసే ఖచ్చితమైన ప్రణాళిక, వినూత్న ప్రచారం, ప్రారం భించింది. ఓటరు జాబితాలో తమ పేరును గుర్తించడానికి మరియు ఓటు వేయడానికి వారి బూత్‌లను గుర్తించడానికి ఓటర్లు సహాయపడటానికి బ్యాగ్‌లలో క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఈ ప్రత్యేక కార్యక్రమం పట్టణ మరియు నగర ఓటర్లు ముందుకు వచ్చి తమ ఓటు వేసేలా ప్రోత్సహించటానికి, వారిని నేరుగా చేరుకోవడానికి మరియు ఓట్లు వేయడానికి సహాయపడుతుంది. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ వికాస్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం, గత ఏడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రత్యక్ష ఓటర్లను చేరుకునే పైలట్ ప్రాజెక్ట్ జరిగింది. పట్టణ మరియు నగర ఓటర్ల అభిప్రాయాల ఆధారంగా, ప్రజలకు మరింతగా తమ బాధ్యతను గుర్తించేందుకు మరియు క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయడానికి వీలుగా 700 ఆధునిక రిటైల్ అవుట్‌లెట్లలో 20 లక్షల బ్రాండెడ్ బ్యాగులను ముద్రించి పంపిణీ చేయాలని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నిర్ణయించింది. వీటి ద్వారా ఓటర్ల జాబితాలో వారి పేరును గుర్తించడం మరియు వారి పోలింగ్ బూత్‌లను కనుగొనడం కూడా ఈ బ్యాగ్ లతో సాధ్యమవుతుంది. జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌లో సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం యొక్క ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమై తమ ఓటు వేయడానికి అర్హులైన ఓటర్లను చైతన్యపరిచే మిషన్‌లో భాగమయ్యే అవకాశం ను జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌కి విస్తరింపజేయాలనే తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నిర్ణయం పట్ల మేము చాలా ఆనందంగా వున్నామన్నారు. ఓటర్లను ప్రత్యక్షంగా చేరుకోవడం కోసం, బ్రాండెడ్ రీసైకిల్ పేపర్ బ్యాగ్‌ల పంపిణీ చేయటం జరుగుతుందనీ, ఇది ప్రజలు తమ ఓటు వేయడానికి వారి బాధ్యతను గుర్తు చేస్తుందని తెలిపారు.

పెద్దపల్లి బరిలో 42 మంది అభ్యర్థులు

- ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ
- పారదర్శకంగా అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు రిటర్నింగ్ అధికారి ముజా మ్మిల్ ఖాన్ వెల్లడి

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్): పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎంతమంది పోటీలో ఉంటారనేది తేలిపోయింది. సోమవారం ఏడుగురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. కాగా వివిధ పార్టీలతో పాటు స్వతంత్రులు కలిపి 42 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ' ఈ విషయాన్ని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ప్రకటించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి అభ్యర్థులకు వారి సమక్షంలో గుర్తులను కేటాయించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో నామినేషన్ పత్రాలు ఆమోదించిన 49 మంది అభ్యర్థులలో సోమవారం ఏడుగురు ఏఅభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థులు గవ్వల శ్రీకాంత్, జాడి బాల్ రెడ్డి, మోటం రవీందర్, జుమ్మిడి గోపాల్, జాడి ప్రేమ్ సాగర్, దుర్గం సమ్మయ్య, దాగం సుధారాణి లున్నారని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకా లను పాటిస్తూ పారదర్శకంగా గుర్తుల కేటాయించా మని తెలిపారు. తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో క్రమ సంఖ్య ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు. పోటీ చేసే అభ్యర్థులు వారి పోలింగ్ ఏజెంట్లను వివరాలు సమర్పిస్తే వారికి సైతం గుర్తింపు కార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ ఎన్నికల ప్రచార నిమిత్తం నిర్వహించే ప్రతి సమావేశం ర్యాలీ, సభలకు ముందస్తుగా అనుమతి తీసుకోవా లన్నారు. ఎన్నికల ప్రచారం కోసం వినియోగించుకునే ప్రతి ఖర్చు వివరాలు అభ్యర్థులకు కేటాయించిన పుస్తకాలలో నమోదు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో సమస్యలు ఉన్నట్ల యితే వెంటనే ఫీడ్ బ్యాక్ అందించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సలహాలు, సూచనలు తనకు తెలియజేయాలని కోరారు ప్రతిరోజు ఎన్టీపీసీ గెస్ట్ హౌస్‌లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ హాల్ నెంబర్ 2 నందు ఉదయం 10 గంటల నుంచి 10-30 వరకు అందుబాటులో ఉంటాన న్నారు. సి విజల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బరిలో ఉన్న అభ్యర్థులు, అధికారులు, పాల్గొన్నారు.

బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సమక్షంలో

బిజెపిలో చేరుతున్న కార్పోరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్, (నినాదం న్యూస్): ప్రజాసేవలో 25 సంవత్సరాలుగా కౌన్సిలర్ కార్పొరేటర్‌గా విశేష సేవలందించిన గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ 10 సంవత్సరాలనుండి బిఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్‌గా ఉండి ఏప్రిల్ 29 సోమవారం సాయంత్రం బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేటర్ రావుల శేషగిరి బిజెపి పార్టీలో చేరుతున్న క్రమంలో ఆయన అభిమానులు, బిజెపి పార్టీ శ్రేణులు అందరూ సోమవారం సాయంత్రం 4:30 గంటలకు గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయము నుండి నిజాంపేటలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వరకు నిర్వహించే భారీ ర్యాలీలో పాల్గొనాలని ఆయన కోరారు. బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి అధ్యక్షతన మల్కాజిగిరి బి జె పి పార్టీ అభ్యర్థి క్రీడల రాజేందర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ రావుల శేషగిరి బిజెపి కండువా కప్పుకోవడానికి సిద్ధమవడం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాజకీయాల్లో పలు మలుపులు తిరగనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. బిజెపి పార్టీలో ఇంతకాలం కొనసాగిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తిరిగి తమ సొంతగూటి కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో రావుల శేషగిరి బిజెపి పార్టీలోకి చేరుతుండడం బిజెపి పార్టీకి మరింత ఉత్తేజం కలుగుతుందని పార్టీ శ్రేణుల అభిప్రాయం. కార్పొరేటర్ రావుల శేషగిరి బిజెపి పార్టీలో చేరడంతో ఈటెల రాజేందర్ గెలుపు మరింత సులభతరం అవుతుందని ప్రజలు పార్టీ శ్రేణులు అభిమానుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.

తండేల్ ఓటిటి రైట్స్ 40కోట్లు



ఒకవైపు సినిమాలతో అలరిస్తూనే ఇటీవల 'దూత' వెబ్‌సిరీస్‌తో మెప్పించారు యువ కథానాయకుడు నాగచైతన్య. ఆయన ప్రధాన పాత్రలో చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'తండేల్' . సాయి పల్లవి కథానాయిక. అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రకటించి నప్పటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దేశభక్తి అంశాలతో నిండిన రా రస్టిక్ ప్రేమకథతో ఇది తెరకెక్కుతోంది. చైతన్య ఇందులో రాజు అనే మత్స్యకారుడిగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ పూర్తయింది. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.40 కోట్లకు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ మూవీ రైట్స్‌ను దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'తండేల్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. థియేట్రికల్ రన్ ముగిసిన తర్వాత నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సినిమా ప్రారంభానికి ముందు క్షేత్రస్థాయిలో ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుని, స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు దర్శకుడు చందూ మొండేటి. సినిమా సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తు న్నారు. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్, స్టిల్స్‌ను చిత్ర బృందం పంచుకుంటోంది. ఇంతకు ముందెప్పుడూ చేయని సరికొత్త పాత్రలో చైతూ.. సాయిపల్లవి డీగ్లామర్ లుక్స్‌లో కనిపించనున్నారు. కొన్ని రోజుల కిందట హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో నాగచైతన్యపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించారు. ఇది సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలిచే యాక్షన్ సీక్వెన్స్ అని చిత్రవర్గాలు తెలి పాయి. ప్రముఖ స్టంట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ ఈ ఎపిసోడ్‌కు నేతృత్వం వహించారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్న 'తండేల్'ను బన్ని వాసు నిర్మిస్తున్నారు.

ఆ ఒక్కటి అడక్కు ప్రమోషన్స్ మొదలు

అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శ కత్వం వహించిన ఈ సినిమా మే 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో చిత్రంలో నటించిన హీరో హీరోయిన్లతో సినిమా ప్రమోషన్ కార్యక్రమాలలో పాల్గొంటూ టీవీలతో పాటు యూట్యూబ్ ఛానళ్లకు ప్రత్యేక ఇంటర్వ్యూలూ ఇస్తూ బిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఆ ఒక్కటీ అడక్కు సినిమా అంశాలతో పాటు ఇతర ముఖ్య విషయాలు, సోషల్ మీడియాల్లో వైరల్ అవుతున్న వాటిపై క్లారిటీ ఇచ్చారు. అయితే అల్లరి నరేశ్ జూ.ఎన్టీఆర్ నటిస్తోన్న 'దేవర' సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు గత కొంత కాలంగా నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తుండడంతో ఆ వార్తలపై నరేశ్ మొట్టమొదటి సారి నోరు విప్పి అసలు విషయం చెప్పారు. దేవర సినిమా ఆఫర్ నా వద్దకు రాలేదని, అసలు ఆ విషయమే నాకు తెలియదని అన్నారు.. ఛాన్స్ వస్తే వదులుకోనన్నారు. ఇప్పటికే మహేశ్ బాబుతో మహర్షి, నాగార్జున నా సామిరంగ సినిమాల్లో నటించానని, కథ బాగుంటే ఏ హీరో చిత్రంలోనైనా నటిస్తానని.. ఈ విషయంలో నాకు ఎలాంటి మొహమాటం లేదని స్పష్టం చేశారు. దిలాఉండగా.. సినిమా నేపథ్యం కూడా కథానాయకుడైన గణ (నరేష్) 25 రోజుల్లో పెళ్లి చేసుకోకుంటే జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోతాడని ఒక పూజారి ద్వారా తెలుసుకుంటాడు. దీంతో అమ్మాయి కోసం వేట మొదలుపెడతారు. అదే సమయంలో గణ ఫరియా అబ్దుల్లాతో ప్రేమలో పడతాడు, ఆమెకు కూడా గణ అంటే ఇష్టం అంటుంది, ఇక నెక్స్ట్ పెళ్లే అని అనుకుంటున్న సమయంలో ఫరియా 'ఆ ఒక్కటీ అడక్కు' అని సున్నితంగా తిరస్కరిస్తుంది. ఇంకేముంది దానితో గణ కథ మళ్ళీ మొదటికి వస్తుంది, అమ్మాయి కోసం వేట మొదలవుతుంది. చివరకు గణ కథ ఏమైంది, ఎటు తిరిగింది అనే విషయాలన్నీ వినోదభరితంగా తెరకెక్కించారు..

నినాదం సినిమా

ముద్దు సీన్స్‌కు నేను దూరం : మృణాళ్ ఠాకూర్



తన నటనతో అభిమానుల్ని సొంతం చేసుకుని వరుస అవకాశాలు అందుకుంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. 'సీతారామం'తో దక్షిణాదిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె ముద్దు సన్నివేశాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'రొమాంటిక్ సీన్స్‌లో నటించడం నాకు సౌకర్యవంతంగా ఉండదు. ముద్దు సన్నివేశాలు ఉన్న కారణంగా కొన్ని సినిమాలు వదులుకున్న సందర్భాలూ ఉన్నాయి. అలాంటి వాటిలో నటించడం నా తల్లిదండ్రులకు నచ్చదు. అందుకే నో చెప్పాను. అటువంటి సన్నివేశాల్లో నన్ను చూస్తే వాళ్లు ఏమనుకుంటారో అని భయం వేసేది. అది కథలో భాగమేనని మంచి పాత్ర అయినప్పుడు ఈ కారణంగా సినిమాలో వదులుకోలేనని వాళ్లకు వివరించాను. దీంతో అంగీకరించారు. కానీ, ఆ సన్నివేశాలకు నో చెప్పడం కారణంగా ఎన్నో మంచి అవకాశాలు చేజారిపోయాయి' అని మృణాల్ చెప్పారు. ఇటీవల ఆమె ఓ ఆంగ్లమీడియాతో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభం రోజులను గుర్తుతెచ్చుకున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలోనే ఒక భారీ ప్రాజెక్ట్‌లో తనకు అవకాశం వచ్చిందని.. కొన్ని కారణాల వల్ల దాన్ని వదులుకున్నట్లు చెప్పారు. ఇంటిమేట్ సీన్స్ ఉన్న కారణంగానే ఆ భారీ ప్రాజెక్ట్‌ను మృణాల్ రిజక్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. మృణాల్ చివరగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఫ్యామిలీ స్టార్' లో నటించారు. ప్రస్తుతం ఈ చిత్రం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగు, తమిళ భాషల్లో అందుబాటులో ఉంది.

బాలీవుడ్ స్టార్స్‌తో ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ త్వరలోనే 'వార్2'తో బాలీవుడ్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా చిత్రీకరణ కోసం ఆయన ముంబయి వెళ్లారు. అక్కడ జరిగే పార్టీలకు కూడా హాజరవుతూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. 28న ఆదివారం బీటౌన్ స్టార్స్ అందరూ కలిసి చేసుకున్న డిన్నర్ పార్టీలో తారక్ మెరిశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ స్టార్స్ రణ్‌బీర్ కపూర్, అలియాభట్, హృతిక్‌రోషన్, కరణ్‌జోహార్‌లు ఏర్పాటు చేసిన పార్టీకు ఎన్టీఆర్ తన భార్యతో కలిసి వెళ్లారు. అక్కడకు వచ్చిన ఫ్యాన్స్‌తో సెల్ఫీలు దిగారు. 'బ్రహ్మాస్త్ర' దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతోన్న 'వార్2'లో ఎన్టీఆర్ కూడా కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని యశ్‌రాజ్ స్టై యూనివర్స్ నిర్మిస్తోంది. ఇందులో తారక్ రా ఏజెంట్‌గా కనిపించనున్నారు. ఈ యాక్షన్ సినిమాలో కియారా అడ్వాణీ కథానాయిక. 2025 రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనితో పాటు కొరటాల శివ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'తోనూ ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించున్నారు. ఈ చిత్రం సముద్ర తీర ప్రాంతం నేపథ్యంలో పూర్తిస్థాయి యాక్షన్‌తో రెండు భాగాలుగా అలరించనుంది. మొదటి భాగాన్ని అక్టోబరు 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

ఫాల్కే ఫిల్మ్‌ఫెస్టివల్‌కు పొలిమేర-2 ఎంపిక

చిన్న సినిమాగా విడుదలై మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది 'మా ఊరి పొలిమేర'. దీనికి కొనసాగింపుగా 'పొలిమేర2' ను తెరకెక్కించారు. తాజాగా ఈ సీక్వెల్ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. సినీ ప్రపంచంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్'లో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. అధికారికంగా ఈ విషయం ప్రకటిస్తూ దర్శకుడు పోస్ట్ పెట్టారు. 'ఎంతో ఆనందంగా ఉంది. ప్రేక్షకుల ఆదరణతోనే ఇది సాధ్యమైంది' అని తెలిపారు. దీంతో నెటిజన్లు చిత్రబృందానికి శుభాకాంక్షలు చెబుతున్నారు. దిల్లీ వేదికగా త్వరలోనే ఈ అవార్డుల వేడుక జరగనుంది. 'మా ఊరి పొలిమేర'లో సత్యం రాజేశ్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను ప్రధాన పాత్రలు పోషించారు .తొలి భాగం నేరుగా ఓటీటీ (డిస్నీ.హాట్‌స్టార్)లో విడుదల చేయగా రెండో భాగాన్ని థియేటర్లలో విడుదల చేసి కొత్త ట్రెండ్ క్రియేట్ చేశారు. చేతబడి ఇతివృత్తంగా ఈ రెండు సినిమాలను డాక్టర్ విశ్వనాథ్ తెరకెక్కించారు. ఈ క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ మూడో భాగం కూడా త్వరలోనే రానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741